REGD. NO. B 18

విడివది 0-30 పై.

8-11-68 శుక్రవారం

అమ్మకమునకు

నెల్లూరు ట్రంకురోడ్డు బజారులో, శ్రీ వినాయక సినిమా యెదుట బిల్డింగులు నె 828 రు, 18 అంకణములు కట్టుబడి, ముందు-వెనుక ఖాళీస్థలము 82అంకణములు. కొనగోరువారు తమ ధరను క్రింది అడ్రసుకు తెలుపవచ్చును.

D. V. SUBBA REDDY,
1-10-82 Ashoknagar,
HYDERABAD-20.

జమీందార్

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంవుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 44

9-11-68 శనివారం నుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో

KISS THE GIRLS
and
MAKE THEMDIE

(భలే గూఢచారి)
గూఢచారి టెక్నికలర్ చిత్రం

మన విశ్వవిద్యాలయాలు- ప్రభుత్వ ఔదాసీన్యం

శ్రీనివాసయ్యంగార్ రాజీనామాకారణాలువేరే- ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆర్థిక పరిస్థితి మిగతా రెండు విశ్వవిద్యాలయాలకంటే ఘోరమా?

మన విశ్వవిద్యాలయాల్లో పరిస్థితి సంతృప్తికరంగా లేదనడానికి శ్రీ శ్రీనివాస అయ్యంగార్ ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవికి రాజీనామా నివ్వడమే కార్యక్రమం.

విశ్వవిద్యాలయ ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా లేకపోవడం, ఈ దుస్థితిని తొలగించడానికి వ్యవస్థ తోడ్పడకపోవడం, విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపించడం ఇత్యాది విషయాలను శ్రీ శ్రీనివాస అయ్యంగార్‌గారి రాజీనామాకు కారణాలుగా పేర్కొనడం జరుగుతున్నప్పటికీ, ఆయన ఈ నిర్ణయానికి రావడానికి కారణాలువేరే వున్నాయని భావించబడుతూంది.

వ్యవస్థ వర్గాలకు సంబంధించినంతవరకు మాత్రం, శ్రీ అయ్యంగార్ గారిలో పరిపాలనాదక్షత లోపించడమేనని చెబుతున్నారు. శ్రీ అయ్యంగార్ అధ్యాపకుడుగా అందరి మన్ననలను గౌరవాన్ని పొందినప్పటికీ, వ్యక్తిగతంగా పరిపాలనా సంబంధమైన ఉపాధ్యక్షపదవి బాధ్యతలు నిర్వర్తించలేక పోయారని, అందుకే వ్యవస్థ (దానర్) కూడా అయన రాజీనామా నంగీకరించవలసి వచ్చిందని చెబుతున్నారు.

కారణాలు ఏవైనప్పటికీ, అనేక విశ్వవిద్యాలయమంతా ముఠాలకు, కుట్రలకు అలవాలమైపోయిందని, విద్యార్థులకంటే అధ్యాపక బృందమే క్రమశిక్షణారాహిత్యంగాను, బాధ్యతారహితంగాను ప్రవర్తిస్తూవిత్తశుద్ధిమర్యాదగల వ్యక్తులెవరూ అక్రమమైన పద్ధతుల్లోనుకాకుండా విశ్వవిద్యాలయ వ్యవహారాలను నిర్వహించలేని శోచనీయమైనస్థితి కలిగింది కనుకనే శ్రీ అయ్యంగార్ లాంటి వ్యక్తి పదవిత్యాగం చేయవలసివచ్చిందని చెప్పవచ్చును.

కొంతకాలంగా మనరాష్ట్రంలో విశ్వవిద్యాలయాల వ్యవహారాలుఉన్నత విద్యా నముపార్జనకు అనుకూలంగా లేవని, వేరే చెప్పనక్కరలేదు. ఈ దుస్థితి పట్టాభిరామారావుగారు విద్యామంత్రిగా వున్నప్పుడే ప్రారంభమైంది. అనాడే మంత్రివర్గం రెండుగా చీలిపోయి ఒకరు ఎం. ఆర్. అప్పారావుగారు ఉపాధ్యక్షుడు కావాలని, మరొకరు గోపాలస్వామిగారు కావాలని పట్టుబట్టారు. చివరికి పి.వి.జి. రాజుగారి శీమాత్యం ఇష్టంలేని డి. ఎల్. నారాయణగారిని నియుక్తం చేయడంలో పట్టాభిరామారావుగారు కృతకృత్యులయారు. కొంతకాలం తరువాత పి. వి. జి రాజుగారు విద్యామంత్రి కావడం నంతవించింది. అయన వెంటనే ఉపాధ్యక్ష పదవి కుండవలసిన గౌరవ మర్యాదలనుకూడా మన్నించకుండా అయన పై ఎంక్వైరీకి వూనుకున్నారు. వ్యక్తుత్వం అవలంబించిన ఈ వైఖరి అనుచితమైందని విమర్శలు బయల్దేరినవ్పుడు అప్పటి ముఖ్యమంత్రి నంజీవరెడ్డిగారు డాక్టర్ నారాయణపై అరోపణల దర్యాప్తుకు ఒక హైకోర్టు జడ్జిని నియమించారు. ఈయన ఇచ్చిన తీర్పులో ఉపాధ్యక్షుని, విశ్వవిద్యాలయ రిజిస్ట్రారును ఉభయులను గట్టిగా విమర్శించారు. విరుద్ధయులమధ్య నంబంధం నముచిత మైనది కానందునే, విశ్వవిద్యాలయ పరిపాలన అధోగతి పాలైందని జడ్జిగారు పేర్కొన్నారు. అనా వ్యక్తుత్వం విశ్వవిద్యాలయ వ్యవహారాలను చక్కబరచడానికి

మా హైదరాబాదు
వివేఖిరి

నిర్దుష్టమైన చర్యలేవీ తీసుకోలేదు. డాక్టర్ నారాయణ పదవి విరమణచేసిన అనంతరం శ్రీనివాసయ్యంగార్‌లాంటి ఉత్తమశ్రేణి అధ్యాపకుని ఉపాధ్యక్షపదవికి బ్రహ్మానందరెడ్డిగారు నియుక్తులను చేసినప్పటికీ విశ్వవిద్యాలయ సెనెట్‌లో, సిండికేట్‌లో ఎంతోకాలాన్నుంచి కరడు కట్టుకొనిపోయిన ముఠాతత్వాలు చివరికి శ్రీనివాస అయ్యంగార్ గారిని తరిమివేయగలిగాయి. అంతేకాని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆర్థికపరిస్థితి, మిగతా రెండు విశ్వవిద్యాలయాలకంటే ఘోరంగా వున్నదని కాదు.

నిజానికి విశ్వవిద్యాలయాలన్నా, వున్నత విద్యానంస్థలన్నా వ్యవస్థకున్నా శ్రద్ధహెచ్చుగా, కనినంచుండవలసినంతగా, లేకపోవడమే వ్యధానకారణం. ఉస్మానియా విశ్వవిద్యాలయంవట్ల రాష్ట్రప్రభుత్వ వైఖరికూడా ఈ విషయాన్నే బలపరుస్తున్నది. మిగతా రెండు విశ్వవిద్యాలయాలకంటేహెచ్చుగా, వుస్మానియా, ప్రభుత్వం పీటాబ్యే బ్లాక్‌గ్రాంటులపైన ఆధారపడుతుంది. ఇందుకు చరిత్రాత్మకమైన కారణాలు వున్నాయి. వీటిలో ముఖ్యమైనది, వుస్మానియా ప్రత్యక్ష అధ్వర్యంలో నిర్వహింపబడే (కాన్‌స్టిట్యుయెంట్) కళాశాలల సంఖ్య అధికంకావడం. కాని కమశేదో ఆర్థిక ఆబ్బందులున్నాయంటూ, ఈబ్లాక్ గ్రాంటును ఈసంవత్సరం, ప్రతిసంవత్సరం క్రమం రాష్ట్రవ్యవహారాల్లో ప్రాధాన్యత తగ్గించింది. ఇచ్చిన సొమ్మునుకూడా సకాలంలో ఇవ్వకపోయినందున ఒకొక్కప్పుడు అధ్యాపకులకు వేతనాలనుకూడా సక్రమంగా ఇవ్వలేక పోయారు విశ్వవిద్యాలయాధికారులు.

డాక్టర్ డి. యస్. రెడ్డి తిరుగువుపాధ్యక్ష పదవికి ఎన్నికకావడం, విశ్వవిద్యాలయాల న్యవరిపాలనాధికారాలను క్షీణింపచేసే చట్టాలకు వ్యతిరేకంగా ఈ విశ్వవిద్యాలయం అధ్యాపకులు డాక్టర్. డి. యస్. రెడ్డి నాయకత్వాన ఆందోళన జరపడం- ఈ కారణాలవల్ల ప్రభుత్వానికి ఈ విశ్వవిద్యాలయంపట్ల దాలా అగ్రహం కలిగింది. శాసనసభ్యా డాక్టర్ డి. యస్. రెడ్డి విజయం సాధించినప్పటికీ, కానట్టి కాలం ఉపాధ్యక్షపదవిలో కొనసాగినట్లయితే వుస్మానియా అభున్నతి వ్యక్తుత్వపు ఆర్థిక సహాయం కుంటుపడినందున సాధ్యంకాదనే నిర్ణయానికి అయన రాకతప్పిందికాదు. అందుకే విశ్వవిద్యాలయ న్యర్తోత్సవం ముగిసిన తర్వాత రాజీనామా చేస్తానని అయన వ్యక్తపరిచారు.

ఏ కారణంవల్లనైతేనేమి, వుస్మానియా న్యర్తోత్సవానికి వ్యక్తుత్వం అంతగా తోడ్పడలేదు. కొన్ని నిధులు ఇచ్చినప్పటికీ అవి ఏమంత చెప్పుకోతగినవికావు.

వ్యక్తుత్వం అనలు విశ్వవిద్యాలయాలాంటి ప్రధానమైన సంస్థలకు వాటి అభ్యున్నతికి తోడ్పాటు తగినవిధంగా కారణమేదో సహేతుకంకాని ప్రాతిపదికపై ఉపాధ్యక్షపదవులకు వ్యక్తులనెంపికచేస్తూ వుండడం పరిపాటైపోయింది. ఉస్మానియానుంది డాక్టర్ రెడ్డిం వెళ్లగొట్టి డాక్టరు పి. నరసింహారావుగారిని నియమించాలని వ్యక్తుత్వం దాలా కృషిచేసింది. తమ చట్టాన్నే ధిక్కరిస్తున్నామన్న అలోచనకూడా వ్యక్తుత్వానికి లేకపోయింది. గుంటూరు మెడికల్ కాలేజీ ఎడ్మినస్ట్రేషన్ విషయంలో డా. నరసింహారావుగారిపై వచ్చిన అరోపణలు, వాటిని పురస్కరించుకొని వ్యక్తుత్వం అయనకుకూడా నోటీసు యివ్వవలసిరావడం మొదలైన సంఘటనలు వ్యక్తుత్వం ఒకొక్కప్పుడు అతి ముఖ్యమైన విషయాల్లోకూడా ఎంతటి నిర్లక్ష్యంతోను, ఔదాసీన్యంతోను నిర్ణయాలు తీసుకుంటుందో విశదంచేస్తుంది.

జిల్లా రాజకీయాలు

ముఖ్యమంత్రి దయకోసం ఇరువర్గాలవారి ఆరాటం!

"నేను, సంజీవరెడ్డి కలసి పనిజేసుకుంటాం, ఆశీర్వదించమని అడిగాను. బ్రహ్మాండంగా ఆశీర్వదించాడు"

—ధేర్మేకా శ్రీ చంద్రశేఖరరెడ్డి.

ఏమున్నాయి రాజకీయాలలో? వాళ్లు, వీళ్లు మార్చి మార్చి హైదరాబాదులో ముఖ్యమంత్రిని దర్శించుకొని మనవిచేసుకోవడం మామూలుగా జరిగినట్లుంది. గతవారమంతా జిల్లానాయకుల కార్యక్రమ

—కొరవ 7 వ పేటిలో

ROTARY CLUB, NELLORE

Celebrates the Rotary Foundation Week

10 - 16 November 1968.

The objective of the Rotary Foundation is the furthering of understanding and friendly relations among peoples of different Nations through the fostering of tangible and effeetive projects of a philonthrophic, charitable, educational or other elemosynary nature.

During the Rotary Year 1947-48, the Rotary Foundation sponsored 18 Fellows for a year of graduate study in a Country other than their own. With the ensuing growth of the graduate Fellowships Programme, the addition of Group Study Exchange, Technical Training and the Undergraduate Scholorships, the FOUNDATION has broadened its scope.

Including the newer activities, The Rotary Foundation has sponsored more than 3,400 awardees on educational ventures in Countries other than their own.

This vital activity in the quest for greater international understanding among peoples of the world has been made possible through the generous contributions received from Rotarians and others. The approximate cost of these awards, since inception and including the acadamic year 1968-69, along with special grants is as follows:

Graduate Fellowships	$ 6,700,476
Group Study Exchange	883,541
Technical Training	398,381
Undergraduate Scholorships	177,000
Grants for Activities in keeping with the objective of The Rotary Foundation	14,317
—Total	$ 8,173,715

Here is an excellent opportunity for the public of Nellore to take advantage of the Foundation through the Rotary Club, Nellore.

—J. V. REDDY,
President.

కాళహస్తి డి॥ ము॥ కోర్టు

E. P. 33 of 68. O. S. 96 of 65.

బ్రై. నారాయణస్వామినాయుడు —వాది.
బ్రై. రామానాయుడు —ప్రతివాది.

వాదికి ప్రతివాదివల్ల చేరవలసిన డిక్రీ బాకీకిగాను ప్రతివాదియొక్క ఆస్తులను వేలమునకుగాను పై కోర్టులో 18-11-68 తేదికి వాయిదా వేసియున్నది. పగలు 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల వరకు యాలము జరుగును. పాడేవారు వచ్చి పాడవలెను.

షెడ్యూలు:—

చిత్తూరు డిస్ట్రిక్టు, కాళహస్తి సబ్ డి॥ కాళహస్తి తాలూకా, నిర్వాకోట మజరా, కాంపాళ గ్రామంలో యుండు ప్రతివాదికి బాధ్యపడి అతని అనుభవములోయుండు భూముల వివరము.—

P.No.	S.No.	Ex.	H.	V.
64/1	171/2	3-64	478	1000/-
63/18	64/1	0-36	146	500/-

హద్దులు:- [తూ] అరణి రమణారెడ్డి నేల [ద] వంటకాల్వ [ప] చిల్లకూరు కృష్ణారెడ్డి నేల - గందం పెంచలయ్యవగైరాల నేలలు [ఉ] కారాని చెల్లెయ్య వగైరాలు నేల.

E. C. From 2—10—53 to 2—10—65 S. R. O. Kalahasti.

V.	P.	No.
419	113	2565/1957

ల. కృష్ణారెడ్డి, అరణి బొజ్జమ్మకు
1-11-57 } 63/18, } యు 3-64 సెంట్లు
4-11-57 } 64/1. } యు 1-26 సెంట్లు
కల్లు:- యు 4-90 ట్లు క్రయం రు. 500/-
423 228 803/1958 } 63/18 } 3-64
64/1 } 0-36
—కల్లు:- యు 4-00 సెంట్లు-
29-4-58 తేదిన విక్రయం రు. 1000/- బొజ్జమ్మ వగైరాలు రెండు విక్రయములు ప్రతివాది స్వయార్జితంగా తీసుకొన్నది. వారిని బద్ధపరచడు. కోర్టువారి మతింపు:-
1-వ అయిటం రూ. 3640/- లు.
2-వ అయిటం రూ. 860/- లు.

—కె. నారాయణస్వామినాయుడు, అడ్వకేటు - కాళహస్తి.

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 26 of 1967.

Kavali : Scs. No. 425 of 1955.

పొన్నూరు లక్ష్మయ్య—వాది-డి. హో. తోట శంకరయ్య—ప్రతివాది-జె. డెట్టరు

ఆత్మకూరు డి॥ ము॥ కాంపౌండులో 11-11-68 తేది పగలు 10 గం॥ మొ॥ సా॥ 5 గంటల లోపల బహిరంగముగా ప్రతివాది (జె. డి.) తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తి యాలము వేయబడును.

షెడ్యూలు:—

(1) నెల్లూరు రి. డి. ఇలాకా, ఉదయగిరి స. రి. డి. లో చేరిన ఉదయగిరి తా॥ గొట్టిగుండాల గ్రామములో ప్రతివాది (జె. డి.)కి హక్కు అనుభవంగల యిల్లు, కాళీస్థలమునకు హద్దు:- [తూ] రాజవీధి [ద] నందు వీధి [ప] తోట నరసయ్య యిల్లు [ఉ] పాల్వ మాలకొండయ్య యిల్లు కొంతవరకు - కాళీస్థలము కొంతవరకు. ఈ హద్దులలోని షుమారు 2 అంకణములు పూరియిల్లు, ముందు 4 అంకణములు కాళీస్థలము, షుమారు క్రయం డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 350/- లు, సర్కారు క్రయము రూ. 360/- లు.

(2) డిటో గ్రామములో ప్రతివాదికి హక్కు అనుభవము గల రెండవ ప్రదేశమునకు హద్దులు:— [తూ] డొంక [ద] అరిగల నర్సయ్య హద్దుగోడ [ప] తోట శ్రీరాములు యిల్లు [ఉ] పురవర్తి వెంకటయ్య యిల్లు. యీ హద్దులలో 4 అంకణములు కాళీస్థలము షుమారు క్రయము డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 150/- లు, సర్కారు క్రయం రూ. 160/- లు.

—కె. శ్రీరాములు—వాదిఅడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ కీలక కార్తీక బహుళ తదియ శుక్రవారం 8-11-1968

ప్రొహిబిషన్ ప్రహసనం

కాంగ్రెస్ నాయకులు ఎంత ఆత్మవంచన చేసుకొంటున్నారో గోవా ఎ. ఐ. సి. సి. సమావేశంలో మద్యనిషేధం విషయమై జరిగిన తీర్మానము, చర్చలే నిదర్శనం. ఆచరణ సాధ్యంకాదని ఏనాడో ఆశ వదలుకొన్న ప్రొహిబిషన్ సమస్యను చర్చించుటకు అంతమంది నాయకులు, అంతదూరంపోయి, అంతకాలాన్ని వ్యర్థంచేయడం హాస్యాస్పదంగావుంది. అనధికారయుతంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టిన డాక్టర్ సుశీలానయ్యర్, 1969 అక్టోబరు 2 తేది నాటికే కాంగ్రెస్ అధికారంలోవున్న రాష్ట్రాలలో మద్యనిషేధాన్ని పూర్తిగా అమలు జరిపితీరాలని కోరింది. వర్కింగుకమిటీ చర్చలో ఆ ప్రతిపాదన వచ్చింది. మొరార్జీ దేశాయ్ తిరగబడ్డాడు. అట్లయితే తాను బహిరంగంగా సుశీలానయ్యర్ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేయగలనని బెదిరించాడు. దాంతో ఒక రాజీసూచన వచ్చింది. 1969 అక్టోబరు 2 తేది మొదలు ఏడేళ్ళలోపల మద్యనిషేధాన్ని కాంగ్రెస్ రాష్ట్రాలు అమలుజరిపి తీరాలనేది ఆ రాజీసూచన. అంటే సంవత్సరానికి వారంలో ఒకరోజువంతున మద్యనిషేధాన్ని రద్దుచేసుకుంటూపోతే, ఏడేళ్ళలో పూర్తిఅవుతుందనేది యీ సూచన భావం. దానికి మొరార్జీ అంగీకరించడం, ఏ. ఐ. సి. సి. కూడా ఆమోదించి ధన్యం కావడం జరిగింది. దేశాన్ని కలవరపెట్టే ఇంత గురుతర సమస్యమీద కాంగ్రెస్ నాయకులు ఎక్కడ చీలిపోతారోనని భయసందేహాలు కలిగాయట!

గాంధీజీ పేరుతో మద్యనిషేధాన్ని అమలు జరపమని ఇప్పటి పరిస్థితుల్లో కోరడం వుచితంకాదు. ఉన్నతమైన ఆశయంగా, ఆదర్శంగా మద్యనిషేధాన్ని వ్యతిరేకించే వాళ్లు యీ దేశంలో ఎవ్వరూలేరు. మద్యనిషేధం పేదసాదపాలిటి ఆశాజ్యోతి కాదనే వాళ్ళు ఎవ్వరూలేరు. మద్యనిషేధం గాంధీజీకి ప్రియతమముకాదని కూడా అనగలిగినవారూలేదు. కాని యీ పరిస్థితుల్లో గాంధీజీవుంటే ఏమి హితవు చెప్పివుండేవాడనేది ఆలోచించవలసిన విషయం. ఉద్రేకాలు, ఆవేశాలతో కాకుండ, వాస్తవికదృష్టితో పరిశీలించవలసిన సమస్య అనేదికూడా గమనించడం అవసరం.

మద్యనిషేధం పెక్కురాష్ట్రాలలో ప్రవేశపెట్టబడింది. ఇరవైఏళ్ళ అనుభవం తర్వాత ఆ రాష్ట్రాలలో సడలింపు ప్రారంభమైంది. ప్రవేశపెట్టడం చిత్తశుద్ధితోనే జరిగింది. అమలుజరపడం కూడా చిత్తశుద్ధితోనే ప్రారంభమైంది. అవిభాజ్య మద్రాసురాష్ట్రంలో తొలుత మద్యనిషేధం ప్రవేశపెట్టినపుడు ఆనాటి మంత్రులు, కాంగ్రెస్‌నాయకుల వువన్యాసాలు విన్నవారికిమద్యనిషేధంపట్ల ప్రభుత్వానికిఎంత శ్రద్ధాసక్తులుండినవో తెలుస్తుంది అంత చిత్తశుద్ధితో ప్రారంభించిన వాళ్లే,తర్వాత నిరుత్సాహంతో సడలింపుకు పూనుకున్నారంటే, ప్రబలమైన హేతువుపుండితీరాలి. మద్యనిషేధం విఫలంకావడం,అమలుకు ప్రభుత్వాలకు శక్తి చాలకపోవడంతప్ప వేరే కారణమేమీ లేదు.

మద్యనిషేధానికి మొందుకంటే త్రాగుడు ఎక్కువైపోయింది. పూర్వం ఎక్కడో ఎవరో రహస్యంగా త్రాగితే, యిప్పుడు స్త్రీలు పిల్లలుకూడా బహిరంగంగా త్రాగి తందనాలాడుతున్నారు. పూర్వం గ్రామానికిబయట కల్లు అంగడిలోనో, సారాయి అంగడిలోనో త్రాగుడు పదార్థాలు దొరికితే, ఇప్పుడూ ఎక్కడంటే అక్కడ స్వేచ్ఛగా లభ్యమవుతున్నవి. పూర్వం కొంతవరకు శుభ్రమైన పదార్థాలు దొరికితే, ఇప్పుడు ప్రాణానికి ముప్పుతెస్తున్న పదార్థాలు చెలామణి అవుతున్నవి. పూర్వం నిరపాయంగావున్న త్రాగుడు, ఇప్పుడు ప్రమాదకరంగాకూడా పరిణమించిందన్నమాట. మద్యనిషేధం ప్రవేశపెట్టినప్పుడు చట్టం కఠినంగా వుండివుంటే, ఇంత విచ్చలవిడి అయివుండేది కాదు. తర్వాత కఠినంగా అమలు జరపాలన్నా చేయిదాటిపోయింది.

మద్యనిషేధంవల్ల సంఘంలోని ఏఏవర్గాలు బాగుపడాలని ఆశించిందారో, ఆశించారో ఆవర్గాలే ఆ మద్యనిషేధం వల్లనే మరింతగా నాశనమైనారేమోనని చెప్పవలసివుంటుంది. మద్యనిషేధంవల్ల పాత త్రాగుబోతుల్లో ఒకరుమానుకొనివుంటే, కొత్తగావందమందిత్రాగుబోతులు తయారైనారు. మద్యనిషేధంవల్ల త్రాగుడు అరికట్టబడకపోగా, అనేకమైన క్రొత్త అనర్థాలకు దారితీసింది. చట్టధిక్కార ప్రవృత్తిని మద్యనిషేధం హద్దులమీర పెంచింది. అవినీతిని అత్యధికంచేసింది. నేరాలను విజృంభింపచేసింది. ప్రభుత్వ ప్రతిష్ఠను నేలకు దిగజార్చింది. ఇటువంటి మద్యనిషేధాన్ని ఇంకా అమలుపరచాలని కోరడమంటే ఛాందసంకాక మరేమవుతుంది?

మద్యనిషేధాన్ని కఠినంగా అమలుజరుపగలిగిన అవకాశాలు తొలుతొల్త వుండినవేమో చెప్పలేము. ఆనాడు ప్రవేశపెట్టిన వారిలోవుండిన చిత్తశుద్ధి, పట్టుదల తర్వాత అధికారానికివచ్చిన కాంగ్రెస్‌వాదులలో వుండినదని చెప్పడానికి సాహసించము. మద్యనిషేధం విఫలతకు కొంతవరకు పయోజన ఓటింగు రాజకీయాలుకూడా ఒక కారణమని చెప్పక తప్పదు. కారణం ఏదైతేనేమి, ఈనాడు మద్యనిషేధం బ్రహ్మదేవుడొచ్చినా అమలుజరుపలేడనేది స్పష్టమైనవిషయం. అందువల్ల ఆ ప్రయత్నానికి పూనుకోకుండడమే వివేకవంతంగా వుంటుంది. సిద్ధాంతం పేరుతో, ఆదర్శంపేరుతో ఆత్మవంచన చేసుకోవద్దని కాంగ్రెస్ నాయకులను కోరుతున్నాము.

త్రాగుడంటే మాకూరోత. త్రాగుడు నిషేధం మాకూ ప్రియతమమైన చర్యే. గాంధీజీ, వారి బోధనలు మాకూ శిరోధార్యాలే. మద్యనిషేధం విషయంలో సుశీలానయర్, మొరార్జీవంటి నాయకుల ఆవేదనా మాకు గ్రాహ్యం కాకపోవడం లేదు. కాని అనుభవం ప్రత్యక్షంగా చూస్తూ, మద్యనిషేధ విపరీతాలను అడుగడుగుకుగమనిస్తూ, దాన్ని కొత్తగా విస్తరింపచేయుమని గుడ్డిగా చెప్పలేము. చెప్పేవారిని వారించకుండా వుండలేము. ఇంకా,ఈదిక్కుమాలిన మద్యనిషేధాన్ని రద్దుచేసి; ఆదాయం సంగతి ఎలావున్నా పోనీ, ప్రభుత్వంపట్లప్రజానీకంలోప్రబలిపోయిన నిరసనాభిప్రాయాన్ని తొలగించడం; దొంగసారావుత్పత్తివల్లజరుగుతున్న ప్రాణహానినుండిపేదవారినిరక్షించడం; చేతగాని,సాధ్యంగాని అమలువల్ల పెచ్చు పెరిగిపోయిన చట్టధిక్కార, అవినీతి ప్రవృత్తులకు అవకాశంలేకుండాచేయడం వుత్తమమని అభిప్రాయ పడుతున్నాము. ప్రజాస్వామ్యానికి స్వస్తి జరిగి, నిరంకుశ రాజ్యవిధానం వచ్చినప్పుడు, అధికారానికివచ్చిన అవర్నాలకు విలువిచ్చే కాంగ్రెస్‌వాదులు పునర్జన్మ ఎత్తినపుడు మద్యనిషేధాన్నిగూర్చి క్రొత్తగా ఆలోచింపరేకాని, ఈలోగా విలువైన కాలాన్ని దీనిపై వ్యర్థం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ వారం విశేషాలు

గోవాలో 'కొండూరు జంగాలు'

అప్పుడప్పుడు తిర్నాళ్ళమాదిరిగా జరిగే ఎ.ఐ.సి.సి. సమావేశాలు (అ. భా. కాంగ్రెస్‌పార్టీసభలు) మొన్న గోవాలోరెండు రోజులపాటు జరిగిముగిశాయి. నాయకులు ఎవరిదారిన వాళ్ళువాళ్ళవూళ్ళకు, గూళ్ళకు చేరుకున్నారు— మద్యపాననిషేధంమీద, గాంధీ శతజయంత్యుత్సవాలమీద ఏవేవో తీర్మానాలు చేసుకున్నారు, మాటలతో తన్నులాడుకున్నారు, తలకలు బోసుకున్నారు, కడకు తీర్మానాలేవో వ్రాసుకున్నారు. అంతే. 'కొండూరు జంగాల' మాదిరిగా తయారుకాలేదంటారా మన కాంగ్రెస్‌వాళ్ళు?

అమెరికా అధ్యక్షుడు

ఎవరెట్లబోతే మనకేం అనుకునే రోజులుగావివి. అక్కడ అమెరికా అధ్యక్షుడుగా ఎవరు గెల్చారో, ఎవరు వోడిపోయారో - అనేదాని ప్రభావం అంతో యింతో ఇక్కడ ఇండియామీద పడకుండా ఎట్లా వుంటుంది చెప్పండి. రోజులట్లా వున్నవిమరి.

రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి అయిన రిచర్డ్ నిక్సన్ అమెరికా అధ్యక్షుడుగా గెల్చారు. డెమొక్రటిక్‌పార్టీ అభ్యర్థి, ఇండియా పక్షపాతి అనదగిన హంఫ్రీ వోడిపోయారు.

ఉత్తరవియట్‌నామ్‌పై విమానదాడులను అమెరికా ఎట్టకేలకు విరమించింది. దాదాపు నాలుగేళ్ళుగా రావణాసురుని కాష్టంలా కాగుతుండిన ఈ వియత్నామ్ యుద్ధంలో ఎంత ప్రాణనష్టం జరిగిందో, ఎన్ని విమానాలు, ఎన్నిబాంబులు, ఎన్ని హెలికాప్టర్లు, ఎంతడబ్బు ధ్వంసమైందో లెక్కవేస్తే ఆ డబ్బుతో ఇండియా మరో ఐదు పంచవర్ష ప్రణాళికల్ని నిరాటంకంగా అమలుజరుపుకోవచ్చును.

కాస్సనేమో విమానదాడులను విరమించారుగాని, హోచిమిన్ విజృంభిస్తున్నాడు. నిక్సన్ దీనికెట్లా జవాబుచెప్పబోతాడోమరి!

అయోమయ మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ రాజకీయాల్లో అలుముకున్న అయోమయం తారాపథాన్నందుకున్నది. తన 35 మంది మంత్రివర్గ సహచరుల్లో 20 మంది మంత్రివర్యులు రాజీనామాలిచ్చేసి బయటపడ్డా ముఖ్యమంత్రి గోవిందనారాయణసింగ్ గోయిందా కొట్టకుండా ఇంకా సింహాసనాన్ని పట్టుకుని వున్నాడంటే ఆశ్చర్యంగానేవుంది, అయోమయంగానూవుంది. 20 మంది మంత్రులు బిచాణా ఎత్తుకుని వెళ్ళిపోయినా ఇంకా 15 మంది మంత్రులున్నారు మరి. ముఖ్యమంత్రికీ, గ్వాలియర్ రాజమాతకూ సంబంధాలు పూర్తిగా చెడిపోయినట్లే. ఈ బయటపడ్డ మంత్రుల్ని, వాళ్ళ బలగాన్ని తమలో

—కొరవ 12 వ పేజీలో

కూనిరాగాలు

'లోకరిష్ట్'



★ నెల్లూరుక్లబ్బుదాసుల జీవితాలకు వొకదర్పణం— 5450 చీట్లప్యాకీలు, 600 రూపాయల గ్లాసులు, 20 వేల రూపాయల 'సిమ్లా'సరుకులు!

★★ బుచ్చి హైస్కూల్లో వెల్లడైన వొక విషాదధోరణి!

నెల్లూరు నడిబొడ్డులో వొక సువిశాలమైన ఆవరణంలో కాపురం చేస్తున్న మెక్లిన్స్ క్లబ్బుపైన పెత్తనం చెలాయించేదానికిగాను, మొన్న 3 తేది సాయంత్రం జరిగిన ఎన్నికల తతంగంగూర్చి విన్నప్పుడు కొన్ని శోచనీయమైన ధోరణులు సుస్పష్టంగా వ్యక్తమైనాయి.

గతవారం యీ మెక్లిన్స్‌క్లబ్బు ఎలక్షన్ల పేరుతో క్లబ్బు ప్రియులమధ్య సువ్యక్తమైన పోటీలు, కొట్లాటలు, కార్పణ్యాలను గూర్చి వ్రాస్తూ మా 'విమర్శకుడు'—

"పవణవీధి — తపోవనం
దాకిరేవు — కాననసభ
సాంకొంప — సాధుమఠం
మూత్రశాల — యాత్రాస్థలి
ఏదైతేనేం — ఎద్దైతేనేం
పోటీపడి కాటులాడ?

అనే కాళోజీగారిగేయం సంకేతప్రాయంగా పేర్కొనడం జరిగింది. నేటి సమాజంలో ఎలక్షన్లంటే ఎల్లెడలా కనబడుతున్న యీ పోటీ దృక్పథానికి కారణం— ఏదైవానరే, ఎక్కడైనానరే ప్రతిదీకూడా విచ్చలవిడి అయిన వ్యాపారధోరణికి ఆలవాలమైవుండడమేనేమో బహుశా.

ఏదో చీట్లప్యాకీలాడుకొంటూ ఎవ్వరూ రమ్మీ క్రీడాలోలురైవుండే మెక్లిన్స్‌క్లబ్బులో వ్యాపారధోరణులేమిటా అని ప్రశ్నించవచ్చు. కానీ ఈక్రింది విషయాలు విన్నప్పుడు మీలో ఎవరూ కాదనలేకపోవచ్చునేమో.

ఇంతకూ 3 తేది సాయంత్రం ఎలక్షన్లేమీ జరగలేదు. ఏనుగ వట్టాభిరామిరెడ్డిగారి కార్యదర్శిత్వం క్రిందవుండిన కార్యవర్గంపోయి క్లబ్బు 'కేర్ టేకర్'గా శ్రీ ఆనం సుబ్బరామరెడ్డి (బల్లయ్య-శ్రీ ఆనం సంజీవరెడ్డి సోదరుడు, వి. ఆర్. కాలేజి కెప్టెన్ (రెక్టరు)) నియమింపబడినట్లున్నారు ఏదో రాజీమార్గంగా. ఆ తర్వాత గత సంవత్సరానికిగాను క్లబ్బు లెక్కపక్కలు, ఆదాయవ్యయాలు, లాభనష్టాలు పట్టీవొకటి చదవబడింది. ఈ పద్దుల వొక్కొక్కదానిమీద వాగ్వాదాలు జరిగి కడకు ఎట్లనో సద్దుబాటైపోయిందనుకొంది.

ఆ సదరు మెక్లిన్స్‌క్లబ్బు పద్దునక్క

—కొరవ 12 వ పేజీలో

లోకానికి నచ్చని పెండ్లి!

అమెరికా ఎన్నికలు కాకమునుపే, ఒక సంఘటన అమెరికా వ్యాపలను, ప్రపంచాన్ని చకితులనుజేసింది. కీ. శే. కెన్నెడీభార్య అందాలరాణి, కెన్నెడీ స్మృతికి నటీవమైన చిహ్నం, గ్రీస్‌లో మహాసంపన్నుడైన ఒక అధిక వయస్కుణ్ణి పెండ్లాడింది. ఖచ్చితంగా దీనిని గూర్చి చదువరులకు లోగా వరిచయమై వున్నది. ఈపెండ్లి అమెకు నచ్చింది. స్వబుద్ధితో ఆమె వివాహమాడింది. కాని లోకానికి నచ్చలేదు.

కెన్నెడీ నటీవంగా వుండగా అయనతో సంభాషణలకు వచ్చే నాయకులు, మహానాయకులు జాకెలైన్ అందానికి ముగ్ధులై, సంభాషణలో ఎక్కువశ్రద్ధ వహించలేకపోయేవారట. "అదేనయ్యాబాధ, వీండ్లతో" అని తలోట్రిగా కెన్నెడీ మిత్రబృందంతో అనేవాడు.

ఒకసారి, మూడవ విడ్డ ఆకస్మికంగా కాలంజేసిన తర్వాత, ఊరటకై తన నటీమణిం కెన్నెడీ గ్రీన్ పంపినాడు. అక్కడ ఒక చక్కని పదవలో విశ్రమించి, దుఃఖాన్ని మరచి అమె తిరిగి రావలసివుండెను. కాని, గ్రీస్‌లోని పెద్దఓడల యజమాని ఓనాసిస్ ఆ సమయంలో అమెకు సన్నిహితుడు కావడం తటస్థించింది. కెన్నెడీ తన అయిష్టాన్ని తెలియజరచి, భార్యను వేగం తనవద్దకు రప్పించుకున్నాడు.

ఆ పెద్ద ఓడల యజమాని ఓనాసిస్ నేడు జాకెలైన్ కెండవ భర్త.



ఈ దాంపత్యంలోని పొందిక ఎట్టిదో వధూవరులే ఎరుగుదురు.

మన సమాజం, ఆ సమాజం మధ్య చాలాతేడాలున్నవి. ఆ సమాజమే వర్తించలేని వివాహం మనకు సమ్మతం కాకపోవచ్చును. కాని దానిని ఖండించవలసినవని మనకు లేదు. ఎవరి గౌరవవారిది.

అజాకు పెండ్లి స్వంత విషయం. కానెవరిని పెండ్లాడవలెను?-అని ఒక కర్నగడవలసినస్తే అందులో గొప్ప దిక్కువస్తుంది.

అంగ్లసీమలో ఒకరాజు తాను వలచిన వనితకై కిరీటాన్ని త్యజించాడు. దానిని పిచ్చిప్రేమ అందామా? లేక త్యాగమందామా? ఏమందాము? మనం దానిని ఏమన్నవృటికి పెండ్లికి ఆ రాజుకుగల స్వేచ్ఛ చలాయించబడినది. ఆ చలాయింపుకై ఆతడు మూల్యం చెల్లించినాడు. తన వైభవం కోసం ప్రేమను పీడ లేదు. అదొక ఆదర్శం!

జాకెలైన్ కెన్నెడీ స్మృతిపథంతో నిండిపోయి ముద్దులవిడ్డలిద్దరితో మురిసిపోయి, అమెరికన్ల విగ్రహారాధనకు అవకాశాన్ని కల్పించివుంటే, కీర్తి శాశ్వతంగా అమెకువుండిపోయేది. ఆ కీర్తిని విడనాడి తన అభిమానపాత్రుడైన వ్యక్తికి సౌఖ్యం కలిగింది, తన దుఃఖాన్ని అమె మరచిపోడానికి సంకల్పించింది. ఇదీ ఒక త్యాగమార్గమే!

——

మన రాజకీయ స్వరూపానికి మధ్యప్రదేశ్ ప్రతిబింబం!

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ చిత్రాతిచిత్రంగా వున్నది. మధ్యప్రదేశ్‌లో మహామాయ జరుగుతున్నది. బీహార్‌లో మహామాయా ప్రసాద్ అనేవ్యక్తి ముఖ్యమంత్రిగా వుండెనుగాని ఈ రాష్ట్రంలో నర్వం మహామాయగా నడుస్తున్నది.

ఉత్తరప్రదేశ్‌లో విపాలన వచ్చినా, ఘోరమైన అపరాధాలకు అంతులేకుండా వున్నది. వాటిని వర్ణింది, పాతకులను మేము వేదించదలచుకోలేదు. ఇది పరిశోధించవలసిన విషయం- ఆ పరిశోధన సరిగా జరిగిశే దేశంలోని ఇతర ప్రాంతాలకూడా గమనించవలసిన అంశాలెన్నో తెలియగలవు.

మధ్యప్రదేశ్‌లో మళ్ళీ 20 మంది మంత్రులు రాజీనామా యిచ్చారు. చదివవచ్చుడూ లేకుండా వాటిని ముఖ్యమంత్రి అంగీకరించాడు. కాంగ్రెస్‌నుండి విడివడిలోక సేవకదళాగికెందె, మంత్రిమండలిలోనికివచ్చినవారే ఈ రాజీనామా యిచ్చినవారు.

"వదవులకోసం చీలివచ్చినామని మాపై ఆరోపించారు. అమచ్చ మావుకోడానికై వదవులను వదులుతున్నామ"ని వారివక్షాన వ్యక్తపించారు.

అసలు, ఎలిస్తే మళ్ళీ కాంగ్రెస్‌లోకివెళ్ళి మంత్రిమండలి ఏర్పాటులో సహకరించరాదిరు? ఇందుకు సమాధానంగావచ్చే వాక్యాలను వినండి! "వ్యస్తుతం ఎటూ మొగ్గుయమున్నందు పరిస్థితినిబట్టి నడుచుకుందారు." ఇంతగామారే పరిస్థితులు- అవి పరిస్థితులేనా ఏమిటి? మన రాజకీయాల స్వరూపానికి మధ్యప్రదేశ్ వ్యక్తిబింబం!

' ' '

అది మన రాజకీయాలు-అపరాధాల చరిత్ర అసలే, మనకార్మికులు-మనము ఎట్టావున్నామో గమనించండి. కేంద్రప్రభుత్వానికి సంబంధించిన వుద్యోగులు ముఖ్యంగా పోస్టల్‌వారు సెప్టెంబర్ 19 న తమశక్తిని ప్రదర్శించి వ్యక్తుత్వాన్ని లోకంగీయదలచినారు. వ్యక్తుత్వం జవాబు చెప్పింది. ఆ తర్వాత సమాధానవు కర్చులు జరిగినవి.

ఎందుకైనా మందిదనే ఉద్దేశ్యంతో, ఇకమీద ప్రభుత్వోద్యోగులు సమ్మెచేయరాదనే షరతు విధించవలెనని సర్కార్ వారు సంకల్పించారు. ఇందుకు రాజాజీ సంతోషం వెలిబుచ్చాడు.

కేంద్రం వ్యక్తుత్వాన్నేగాక వాణిజ్య, పారిశ్రామిక సంస్థలను నడుపుతున్నది. సమ్మెకూడదనే షరతు ప్రభుత్వసేవకు, అతిముఖ్యమైన సేవాసంస్థలకు వర్తింపజేస్తే

వారం వారం

వ్యక్తులామోదిస్తారేమోగాని, వ్యక్తుత్వం నడిపే వ్యాపారసంస్థలకు వర్తింపజేయడాన్ని అమోదించజాలదు.

ఇతర సంస్థలవారికి ఆదర్శాన్నిచూపే యజమానిగా వ్యక్తుత్వం వర్తించవలసిన అవసరంవున్నది.

సర్కార్ నౌకర్లకు సమ్మె వద్దంటే, నౌకర్లకే క్షేమం. కొంతవరకు అనౌకర్లకు ప్రభావ్యవహారంతో సంబంధం వుండడం మందిది. అందరివలె కామూ తమ కొరకై అందోళనజెంది, అవస్థవడి, సంపాదించే అనుభవాన్ని పొందడం వారి శ్రేయస్కరం.

అసలే వ్యక్తుత్వం స్రవంతిస్తే దిక్కువస్తుందనే భావంతో పెద్దలు వ్యక్తుత్వోద్యోగులకు సమ్మెహక్కును యివ్వరాదంటున్నారు.

ఇది కార్మికోద్యమానికి దెబ్బగనక దీనిని విరోధిస్తామని కార్మికనాయకులంటున్నారు.

ఒక ఉద్యమాన్ని యావద్భారతంలో స్థంభించడానికి వ్యక్తుత్వం యీ రూపంలో కార్మికనాయకులందరికీ యీనవకాశాన్ని కలిగిస్తున్నది.

దీనంతటి పర్యవసానం శ్రద్ధతో గమనించదగినది.

' ' '

దేశం యొక్క ఆర్థికవుష్టికి కార్మిక సమస్యలు పరిష్కారం అయ్యేటందుకు మంచి పద్ధతులెంత అవసరమో, దేశాన్ని రక్షించడానికి ఆయుధ సంపద అంత అవసరమే.

ఈ సంపదను మనం ఎక్కడ పోగైశే అక్కడ సంపాదించుకుందామని ప్రయత్నించాము. కమ్యూనిస్టుదేశాలవద్ద మనం ఆయుధాలు కోరుతూడదని పాశ్చాత్యులు పట్టు బట్టినారు. కాని మనం అంతర్జాతీయంగా మొగ్గు అవైపువేస్తూవుంటేదిగనక దివరకు పాశ్చాత్యులు మనకు ముఖ్యమైన ఆయుధాలివ్వలేదు. అంతట, కమ్యూనిస్ట్ దేశాలవద్ద వాటిని మనం సంపాదించుకున్నాము.

ఈవిధంగా మనం కాస్త ఒడ్డునబడినామని భావిస్తూవుంటే, పాక్‌వారికికూడా ఆయుధాలిస్తామని రష్యన్లు వ్యక్తపించారు. దానివలితం లోకవిదితం.

మనటిలోకంలో విజ్ఞానపాత్రులెవరో తెలియడంలేదు. కాని ఎవరితో నూ మాట్లాడకుండా వుండలేము. ఇటీవల పాక్‌వారికితమ ఆయుధాలు సవ్యయికాగలవని అమెరికన్లు అనగానే, రష్యన్లు మనలను పిల్చినారు.

మనకు రష్యన్లు ఆయుధాలిస్తారని అంటున్నారు. కాని అంతమాత్రాన వీరిని నమ్మివుండలేము. అగ్రరాజ్యాలవద్ద మన నీతిని దిద్దుకోవడంలో మనం జాగ్రత్తగా వుండవలెను.

ఇక సిమ్లా పై మనం వెల్లడించిన అభిప్రాయాలను రష్యన్లు మనపై క్రుద్ధులు. పీక్‌నాం వగైరాలపై అమెరికన్లుక్రుద్ధులు. అగ్రరాజ్యాలకు కినుకరాకుండా మనం నడుచుకోలేము. —కొరవ 10 వ పేజీలో

లోకవృత్తం

లోక సంచారి

అమెరికా అధ్యక్షతకు ఎవరుగెలిస్తే ఏమవుతుంది?



వైట్‌హౌస్ యోగం?
రిపబ్లికన్ అభ్యర్థి నిక్సన్

అమెరికా అధ్యక్షుడ్ని ఎన్నుకొనివుంటారు-ఈ పంక్తులందేలోపల! నిగ్సన్ నెగ్గుకాడని అంతా అనుకున్నారు; రష్యన్లు ప్రైతం అతణ్ణి ఎన్నుకున్నారు! కాని అనాడు ట్రూమన్ గెల్చినట్లు తుంపి గెల్చివుంటే ఆశ్చర్యవడము.

వీత్‌నాంలో బాంబులవర్షాన్ని అపించడం జాన్సన్ వైవుకు వ్రతాసికంలో దాదాపు మందిని మరలించివుండవచ్చును. బాజానక బింబం హంఫ్రీ. అందువలన అభిరుచిమిషంలో వోట్లు హంఫ్రీ వైవుకు పొర్లివుండవచ్చును.

ఇక డోలాయమానం అపి, ఎవరు నెగ్గినా ఏమవుతుందో అలోచించాం. అమెరికన్ రాజకీయాలలో అభ్యర్థులందరు వ్యక్తపించిన వాక్యాల సారాంశాన్నే గెల్చిన వ్యక్తి అమలుపరుస్తాడు. వీత్‌నాంలో ఈవరకే నిగ్సన్‌తో సంభాషించిన జాన్సన్ వీత్‌నాంలో వ్యవహరించాడు.

కొరియాలో యుద్ధాన్ని అపింది, ఆ తర్వాత ఎనిమిదేండ్లవరకు యుద్ధాలవైపుకు అమెరికాను పోనీయకుండా కాపాడిన వరిపాలనలో తానుండినట్లు నగర్వంగా నిగ్సన్ ఎన్నికల ప్రచారంలో వ్యక్తపించుకున్నాడు.

అభ్యర్థి వాలెన్‌బ్యష్టిలో వీత్‌నాంలో రాజకీయంకన్నా మిలిటరీ ప్రాధాన్యం గమనించదగినది.

మిలిటరీదృష్ట్యా అమెరికన్లు చేయవలసిందంతాచేస్తారు, చేయబోతారు. తక్కాలంగా బాంబులవేత అగింది. ఎదిటివారు సంధికి వేగంరాకుండే, మళ్ళీ బాంబులు వేస్తారు. ఇందువలన ఎవరికీ లాభంరాదు. రాజకీయమైన వరిష్కారమే ఉభయతారకం. బహుశా కొత్త ప్రెసిడెంట్ అ అంశంమీద తన దృష్టిని లగ్నంచేస్తాడు.

ముఖ్యంగా భారతదేశంవట్ల అమెరికా వైఖరి ఎట్లా వుంటుందనేది మనం గమనించవలెను. హంఫ్రీ అభిప్రాయం విందాం: "నాటిదేశం అంటే దాల్డా ప్రేమ. వ్యవసంలోని గొవ్వదేశాలలో అదొకటి. ఒక పెద్ద వ్యాప్తాయికసీమ." అయన ఇంకా ఏమన్నాడంటే: "ఇండియాలోని వ్యాప్తాయికం, వ్యాపాలక రాజకీయ సంస్థలు అసియాశేగాక వ్యవంచంలోని అన్నిభాగాలకూ అశాజ్యోతిగావుంటున్నవి. ఆర్థిక, సామాజిక ప్రగతి ఈ సీమలో అధికంగా వున్నది. అమెరికా ఇందులో సాయవడవలెను, సాయవడింది, సాయ ఎడుతుంది. ఇండియా – అమెరికాలకుగల స్నేహబంధం గట్టిది."

ఇక నిగ్సన్ అభిప్రాయం విందాం: "అసియాలో రెండు గొవ్వదేశాలున్నవి- చైనా, ఇండియా. వీటి జనాభా వ్యవంచ జననంఖ్యలో చాలపెద్దది. ఇందులో ఒక దేశం స్వేచ్ఛ లేకుండా ఆర్థికవ్యగతిని సాధించబూనుతున్నది. ఇంకొకటి ఇండియా స్వేచ్ఛతో వ్యగతిని సాధిస్తున్నది. వీటి మధ్య భేదాలనేకం వున్నవి! కాని రెంటికీ సమానమైనది ఒకటున్నది- ఆర్థికప్రగతి. ఇండియాలోని సంఘటన సమిష్టిప్రాధాన్య, అప్పికాలో, అమెరికా ఖండంలోని అనేక సీమలలో పెద్ద వ్యాపారాన్ని కలిగి వుంటుంది. అందువలన భారత ఆర్థిక సమస్యలపై స్వేచ్ఛసంస్థాపించే ప్రవంచం అధికమైన శ్రద్ధను చూపవలసివున్నది-"

' ' '

—కొరవ 10 వ పేజీలో

జమ్మివారి లివర్‌కేర్




జమ్మివారి 'లివర్‌కేర్'
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధుల
చికిత్సకు సుప్రసిద్ధమైనది

- ఆకలి పెంచుతుంది
- విరేచనం సరిగ్గా అయేలా చేస్తుంది.
- పెరిగేందుకు తోడ్పడుతుంది.
- లివర్‌ను కాపాడుతుంది.

వివరాలకు ఈ దిగువ విలాసానికి రాయండి.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్, మద్రాసు-1
శేవా క్రాంపింపు ప్రాయండి

క్రాంపిలు:
బెంగుళూరు-2
బొంబాయి-4
కలకత్తా-7
ఢిల్లీ-7
నాగపూర్-1
పట్నా
హైదరాబాద్-20
పుణేకోయం
విజయవాడ-2



మొలగొలుకులపై ఆల్తూరు కోటారెడ్డి అవిశ్వాసం - రైతుల అభిప్రాయాలు

తిండికి మొలగొలుకులు; అమ్మడానికి వేరేరకాలు

-రాజీమార్గంగా వొక సూచన

1

మొలగొలుకులు ఎంత సిగ్గినా ఎకరాకు ముప్పందుంకంటే ఎక్కువపంట రాలడంలేదు, దిగుబడి తగ్గిపోతూన్నది. కాబట్టి యీ మొలగొలుకులు పండే ఆరేడు నెలలకాలంలో తక్కువకాలంలో పంటే పైర్లు వేసుకుని రెండు, మూడు పంటలు పండించవచ్చుగదా, ఇది రైతులకు లాభదాయకం, దేశంలోని ఆహారకొరత కొంతవరకు తీరిపోయేందుకు అవకాశముంది గనుక మొలగొలుకుల సాగును పూర్తిగా వదులుకోవడంమేలు - అంటూ శ్రీ ఆల్తూరు కోటారెడ్డిగారు వరసగా గత రెండు వారాల 'జమీన్‌రైతు' లో హేతుబద్ధంగా వాదన చేసివున్నారు. వీరి యీ అభిప్రాయం ఆమోదించతగింది, ఆచరించతగింది గాను కూడావుంది.

అయితే వొకటి- రైతులు సాధారణంగా జులై ఆఖర్లో మొలగొలుకుల నారుపోసి, ఆగస్టు- సెప్టెంబర్లో నార్లు వేసుకుంటారు. ఈలోగా అప్పుడప్పుడుపడే తొలకరి వానలకు తిరిగ్గా వెలిదిన భూమిని దున్ని దుక్కి తయారుచేసుకొని, ఎరువులు తోలుకుని సిద్ధంచేసుకుని వుంటారు.

మొలగొలుకులపంట- 'వికాలాంత్యాని మేఘాని, వ్యసూనాంత్యాని యవ్వనమ్'- అనే ఆర్యోక్తిగా వానల్లేనికాలంలో జనవరి ఆఖర్లో కోతకువస్తుంది. అప్పుడు మాగాణి కాస్త ఆరుదలగావుండి, కుప్పలు వేసుకోడానికి అనుకూలంగా వుంటుంది. ఫిబ్రవరి మార్చినెలల్లో ఎండలు కాసేటప్పుడు రైతులు కుప్పలునురిది గడ్డి-వడ్లు చెడకుండా యింటికి తెచ్చుకుంటారు. ఆ కాలంలో మాగాణిలోకి పశువులు- బండ్లు- ట్రాక్టర్లు పోవడానికిదారులు అనుకూలంగా కూడా వుంటాయి.

తర్వాత ఏ పిల్లిపిసర్లో చల్లుకుని పశువులకు మంచిమేత సంపాదించుకొంటారు. బీటివసతి వున్నవారు మొలగొలుకుల కోసిన తర్వాత రెండోకారుపెట్టి తక్కువ కాలం పైర్లువండిస్తారు. లేక కూరగాయలు, ఎడగారుపైర్లుపెట్టి ఫలితం తీసేవాళ్ళూ వున్నారు.

అట్లాగాక యీ మొలగొలుకుల్ని వదిలేసి, తక్కువకాలంలో ఎక్కువపంటనిచ్చే వరిరకాలు సంవత్సరానికి రెండుమూడు దఫాలు సాగుచేయాలంటే ఆ పైర్లు మంచి వర్షాలు కురిసే అక్టోబరులో కోతకు వస్తాయి. అప్పుడు మాసూలుచేయడంలో గడ్డి, వడ్లు తడిసిపోతాయి. మాగాణి బురదగా వుంటుంది గనక కుప్పలేసుకోవడం, పిడాటు కొట్టడం, గడ్డి తెచ్చుకోవడం, పశువులు-బండ్లు పోయ్యేందుకు దారిడొంకలులేక నానాయిబ్బందులు తటస్థపడుతుంటాయి చాలామందికి.

మళ్లీ తిరిగి రెండోకారు సాగుచేయాలన్నా మాగాణి అంతా బురదలో నే దున్నడం పశువులకు చాలా అసాధ్యంగా వుంటుంది. ఇక వానల్లో నార్లుపోస్తే సరిగా పట్టకపోవడం వగైరా యిబ్బందులూ ఎదురౌతాయి. ఇక తక్కువకాలం పండేవరి రెండు దఫాలు వేయాలంటే మొలగొలుకులు పండే 6 నెల్ల కాలంకన్నా ఇంకొకనెల అదనంగా నీళ్ళురావల్సి వుంటుంది.

అకాల వర్షాలుకురిస్తే మొలగొలుకుల పంట దిగుబడి తగ్గుతుందినిజమే. కానీ తక్కువకాలపు పంటలు కాలవర్షాలకే మొదటిపంట దెబ్బతినవచ్చుగదా. ఏమైనా యిన్ని యిబ్బందులున్నాయి. అన్నిభూముల్లో మొలగొలుకుల్ని విడనాడ్డం అభిలషణీయం కాదేమో. వర్షాకాలం అంత్యంలోనంటే మొలగొలుకులే రైతులకు శరణ్యమేమో అన్పిస్తున్నది యిప్పట్లో.

—కొడవలూరు బలరామయ్య,
నార్తురాజుపాళెం

2

ఆల్తూరు కోటారెడ్డిగారు జమీన్‌రైతు ద్వారా మొలగొలుకులపై ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం అనక్తికరంగా వుంది. రైతాంగంలో కొత్తసమస్యల్ని గురించి అనుభవపూర్వకంగా చర్చించుకొనేందుకు అవకాశం కల్గిస్తున్న 'జమీన్‌రైతు' ను అభినందిస్తున్నాం.

తరతరాలుగావస్తున్న మొలగొలుకుల్ని వుంచడమా తొలగించడమా అనేది చిన్న సమస్యకాదు. ఈ సమస్యను గూర్చి చర్చించేముందు ఆలోచించాల్సిన విషయాలు కొన్నివున్నాయి. రైతులెప్పుడూ ఎక్కువపంట పండేరకాల్నే ఎన్నుకొనేందుకు ప్రయత్నిస్తుంటారు. పంట చేతికొచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం బాగావుంటేనే రైతుకుసౌకర్యం, సంతోషం. బియ్యం పంటకు ఎంతబాగా వుపయోగపడ్తాయో అనేదాన్నిబట్టే మార్కెట్లో ధర, డిమాండు వుంటుంది.

ఈ మధ్యకాలంలో ఎన్నోరకాల వరి వంగడాల్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది- వాటిపేర్లుకూడా రైతులందరికీ తెలియకమునుపే ఆ రకాలను వదిలేశారు. కారణం? అవి పంటకు, మార్కెటింగుకు పనికిరాకపోవడంతో 'పాపులర్' కాలేకపోయాయి. అంతేకానీ, పండడంలో కొన్నిరకాలు బాగనేపండాయి.

అట్లనే యీ సంవత్సరం ఐ. ఆర్-8 ధాన్యం అమ్ముకోడానికి కొందరు రైతులు చాలా యిబ్బంది పడ్తున్నారు. మొలగొలుకులకు మార్కెటింగ్ యిబ్బంది లేదనేది జగమెరిగిన సత్యం. దానికొంటికీ ధర పెరగడమేకానీ తరతరగదు.

దేశ కాలపరిస్థితులనుబట్టి ఎక్కువ దిగుబడి యిచ్చేపంటలు రైతులు పండించాలి. వాటికి సరియైనధర నిర్ణయం జరిగేందుకు ప్రభుత్వంతో పోరాడాలి. కానీ మొలగొలుకులను పూర్తిగా విడనాడడం బాగులేదు. ఎక్కువపంట, మంచిరకం బియ్యం రెండూ కావాలి. కనుక ఎక్కువదిగుబడియిచ్చే రకాలతోపాటు మొలగొలుకులనూ ప్రోత్సహించాలి. ఎక్కువకాలం, తక్కువపంట పండినా మొలగొలుకుల బియ్యం ప్రత్యేకమైనవి, రుచిప్రమైనవి, ధరలో విలువైనవి గనుక; తక్కువపండినా ఎక్కువధర రావడంతో రైతుకు గిట్టుబాటుకూడా అవుతుంది. ఆ విధంగాచేసి కల్తీలేని మంచిబియ్యం యితర రాష్ట్రాలకు ఎగుమతిచేస్తే డబ్బు వస్తుంది, పేరూ వుంటుంది.

ఇక మొలగొలుకుల వ్యవసాయంలో వుండే యిబ్బందులు ప్రతిరైతుకు అనుభవమే. కాలవ్యవధి ఎక్కువగనుక కొంత కష్టమనే చెప్పాలి. సెప్టెంబరునుండి జనవరి దాకా పండే మంచిరకం ఏదైనావుంటే ఆరకం తప్పక మొలగొలుకులస్థానాన్ని క్రమేణా ఆక్రమించగలుగుతుంది, తప్పక పాపులర్ అవుతుంది. ఈ రకంవరి వంగడంకోసం మన పరిశోధకులు కృషి చేయాలనడమూ బాగున్నది.

విశ్వాసరాహిత్య తీర్మానంతో మొలగొలుకుల్ని గద్దెనుండిదించి తినడానికి మంచిబియ్యం నోచుకోము - అని ప్రక్క రాష్ట్రాల వారిలాగే మన రాష్ట్రమూ, ముఖ్యంగా నెల్లూరు ప్రజలు బాధపడటం ఏం బాగుంటుంది? కొద్దినేలలోనైనా మొలగొలుకుల్ని పండించడం, లేదా ఎక్కువ విస్తీర్ణంవుండే పెద్దరైతులు మొలగొలుకుల ధాన్యాన్ని కొంతైనా పండించడం బాగుంటుంది. కష్టనష్టాలు ఎన్నివున్నా ఎక్కువపంటతోపాటు మంచి క్వాలిటీబియ్యం పండించడం అవసరం కదా. రెండుమూడు సంవత్సరాల్లో మన దేశం ఆహారవిషయంలో స్వయం సమృద్ధిని సాధించవచ్చు. అప్పుడుమంచిధాన్యం అయిన మొలగొలుకులకు డిమాండు పెరగనూవచ్చు.

విశ్వాసం-అవిశ్వాసంతో రాజీపడడం అంటే, ప్రతిరైతు తినడానికి మొలగొలుకులు,అమ్మడానికి ఎక్కువదిగుబడి యిచ్చే రకాలను పండించడం బాగుంటుంది. ఇదేప్రస్తుతానికి రాజీమార్గంగాకనవడ్తుంది.

—పి. నరేంద్రనాధ్, కొత్తూరు.

ఇక మొలగొలుకుల్ని గద్దెదించాలనేవారు కొందరుచేసినప్రయోగాలు చూడండి:

ఈ సంవత్సరం మా గ్రామరైతు వొకాయన ఐ. ఆర్. 8 ను అదేపొలంలో మార్చి మార్చి 3 సార్లు వేశాడు. ఐ. ఆర్. 8. ను మళీమళ్ళీవేస్తే బాగాపైరురాదు- అనే వొక విసికిడివుంది. కానీ సూరా వెంకురెడ్డి అనే రైతు జనవరిలో నారుపోసినాటి, మే ఆఖర్లో కోసి; మళ్ళీ జూన్ మొదటివారంలో నారుపోసినాటి, అక్టోబరు 15 తేదీకల్లా కోసి; మళ్ళీ సెప్టెంబరులో నారు పోసిపెట్టివుంచి అక్టోబరు ఆఖర్లో నాటివున్నాడు. పైరు మూడువుట్లు పండే సత్తావుంది. చూడదల్చినవారు వచ్చి చూడవచ్చు. మూడు దఫాలు కూడా ఎకరాకు మూడువుట్లు పండింది.

ఇంకొకరైతు రెండునెల్లనార్ను; విధిలేక నీళ్ళ సకాలంలో రాక నాటివున్నాడు.

రైతు లోకం

3

వరకవిపూడి రైతు ఇ. సి. బి. రెడ్డి (ఈశ్వరవాక చెంచుగోపాలరెడ్డి) గారు నాలుగువుటల్లో వ్రాసివంపారుగానీ, వొకటికి రెండుసార్లు చదివినా వారి కోర్కెలాభిప్రాయమేమిటో మామటుకు మాకు బోధపళ్ళేదు. మద్రాసు బియ్యపుకొట్టుతో ప్రారంభించి, సోమశిలతో మంగళం పాడారు. కానీ మధ్యలో వారు మొలగొలుకులపై విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారో లేక అవిశ్వాసాన్నే తెల్పుతున్నారో బోధపళ్ళేదు.

—సం. జ. రై.

4

మొలగొలుకులపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టూ శ్రీ ఆల్తూరు కోటారెడ్డిగారు వెలిబుచ్చిన వివిధాభిప్రాయాలతో నేను పూర్తిగా యేకీభవిస్తున్నాను.

మొలగొలుకులు పండించే రైతులు నానాయిబ్బందులుపడి సాగుచేసిన తర్వాత కార్తెకార్తెకు కొద్దిపాటివర్షం కురిసేదానికి బదులు వెన్నుతీసేటప్పుడు కురిసేవర్షంవల్ల వొకవిధంగా రాలుబడి తగ్గిపోయి పంట గ్యారంటీ లేకుండా పోతున్నది. నాటిందిమొదలు ఎక్కువగా మోముపిప్పి, సన్నల్లో మెడవిరుపు తెగుళ్లు ఆశించి మంచిపంట పండేదానికి వీల్లేకుండా చేస్తున్నవి. బాదు కలిసిన నేలల్లో వర్షాభావంతోబాటు, మిడిమిడి ఎండలకు పైరు ఆశకడమేలేదు. ఉదాహరణకు మా ప్రాంతంలో వొకరైతు పొలంలో (బాడునేల) మొలగొలుకులు నాటేవాడు. 15 రోజులైనా నాటినమొక్క అసలు కనపడేదేకాదు; వచ్చుండేదేకాదుగదా; నాటినపొలంమాదిరిగా కనపడేదే కాదు.

రెండు సంవత్సరాల తర్వాత దొంగ నంబర్లు నాటడం ప్రారంభించి, దానదుగున ఈశ్వరకోరునాటేవాడు. దొంగనంబర్లు ఎకరాకి 15తూములు, ఈశ్వరకోర్లు 10 తూములు అయ్యేవి. మొలగొలుకులపంట యింతకంటే మరీ నీరసంగావుండేవి. దీనిస్థానే జులై-ఆగస్టు ప్రాంతాల్లో నారుపోసి నాటేదిగా జనవరినాటికి పంట పూర్తయ్యే ఎకరాకు 2½ వుట్లు రాలేటట్టున్నది. కాస్త నీటిసౌకర్యముండి, పండినకాలంలో నురిపిడి చేసుకునే వసతివున్నవాళ్ళు, కళ్ళు మూసుకొని ధంకాబజాయించి ఐ. ఆర్. 8 పెట్టెలోనే వోటు వేయవచ్చు. నా వోటు మటుకు ఐ. ఆర్. 8 పెట్టెలోనే.

అయితే వొక షరాలేకపోలేదు. నాకు తెల్సినంతలో దామరమడుగు పొలంలో కొంత, మలిదేవిక్రిందపొలం కొంత, చాలా గ్రామాల్లో కొద్దో గొప్పో అక్టోబరు, నవంబరు మాసాల్లో కాస్త ఎక్కువగా వర్షం వర్షించే సంవత్సరాల్లో 4, 5 రోజులపాటు కూడా పైరుఆగపడకుండా నీళ్ళు వెల్లువగా పారే చేలువున్నాయి. అట్లాంటిపొలంగల రైతులు, నడిపొలంలో భూమివున్న రైతులు పంటపండినపుడు నురిపిడి చేసుకునే అవకాశంలేని రైతులు విధిలేక మొలగొలుకుల పంటిని వేసుకోక తప్పదనుకోండి. అట్లాంటి రైతులు ఐ. ఆర్. 8 పెట్టెలో ఓటువేయదల్చికూడా వేయలేక పోవల్సి వస్తున్నది.

ఏమైనా ఆల్తూరు కోటారెడ్డి లేవనెత్తిన ప్రశాంతవుద్యమం ఎంతో అనుభవపూర్వకంగా, ఆసక్తికరంగా, అభ్యుదయదాయకంగా కనవడుతున్నది.

—కంటేపల్లి శ్రీరాములు, సిద్ధీపురం.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 84 of 1968.
పీర్ మహమ్మద్‌ఖాన్ —వాది.
యస్. యం. యఫ్. రహమాన్ s/o
సాలార్ ... —ప్రతివాది.
వాది ప్రోనోటు బాకీ రాబట్టుకొనే నిమిత్తము మీపై తెచ్చిన దావా వాయిదా 25-11-1968 తేదిన అయియున్నది. ఆ రోజున మీరు పైకోర్టుకు హాజరై ఆక్షేపణలు చెప్పుకోని యెడల మీ పరోక్షమందు విచారించబడును.
—కందాళ వేదాంతాచార్యులు,
వాది అడ్వకేటు.

వరితెగుళ్లను
మా నాగలి మార్కు
బి. హెచ్. సి. 10%
ఎండ్రిన్ 20% లతో
కాపాడుకోండి!
మా బి. హెచ్. సి. 10% మరియు ఎండ్రిన్ 20% భారతీయ ప్రామాణిక సంస్థ (ISI) ప్రమాణానికి తగినట్లుగా అత్యంత శాస్త్రీయంగా తయారు చేయబడి - అద్భుతంగా చీడలను అరికడుతున్నట్లు రుజువైనది.
ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్సు ప్రైవేటు లిమిటెడ్ – నెల్లూరు-2.
వ్యాపార తదితర వివరాలకు :-
ఆంధ్ర బోటానికల్ కంపెనీ,
ఫ్యాక్టరీ : కొడవలూరు. ఆఫీసు : నెల్లూరు-2.
24. : పోను : 67.

టౌనుహాలును ఒక కాలేజిక్లాసురూముగాచేసిన కవికోకిల జయంతి

ఆధునిక వైజ్ఞానికశాస్త్ర విషయాలను శుభ్రంగా తెలుగులో బోధించవచ్చు!

కవికోకిల దువ్వూరు రామిరెడ్డి వైజ్ఞానిక బహుమతి గ్రహీత డాక్టరు మహీధర నళినీమోహనరావు నిరూపించారు

మళ్ళీ చాలాకాలానికి నెల్లూరులో ఒక మంచిసభ; యీ విలేఖరి జీవితకాలంలో చిరస్మరణీయంగా వుండిపోతగిన సభ జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే— A memorable meeting- అని చెప్ప వచ్చివుంటుంది.

కేవలం యీ విలేఖరి జీవితకాలంలోనే కాదు, ఆ సభకు విచ్చేసిన దాదాపు 2 వేల మంది సదస్యులకూ చిరస్మరణీయంగా వుండి వుండాలనేదానికి చాలాలా లేక పోలేదు. అంతా ఎంతో శ్రద్ధానతో వ్యనం గాలను విన్నారు. ముఖ్యంగా డాక్టరు మహీధర నళినీమోహనరావుగారు 'రాకెట్లు – అంతరిక్షయానం'పై ప్రసంగిస్తుంటే; టౌనుహాలు వేదికపై ఒక బ్లాక్ బోర్డుపెట్టి చాక్‌పీసుతో బొమ్మలుగీస్తూ ఒక కాలేజి సైన్సు క్లాసురూములో పాఠం చెప్పినట్లుగా Space Science కు సంబంధించిన శాస్త్రవిషయాలను అతివిపులంగా, విశదంగా చెప్తుంటే సదస్యులు ప్రశ్నల వర్షం కురిపించారు, ఎన్నో సందేహాలను అడిగి తెల్సుకున్నారు. ఇంత శ్రద్ధాన, ఆసక్తి ప్రదర్శితమైన సభ నాఎరుకలో ఎప్పుడూ జరిగినట్లులేదు. సభాధ్యక్షులు కె. వి. రమణారెడ్డిగారన్నట్లు-కవిత్వంకన్నా సైన్సుపైన మనవారిలో యింతటి ఆసక్తి వున్నదని బాగా తెలిసిపోయింది, ఇది జాతికి ఎంతో శుభకరం – అన్నారు. ఇదే మొన్న ఆదివారం 3 తేది సాయంత్రం టౌనుహాల్లో జరిగిన కవికోకిల జయంతి సభ.

ఎందుకనో యిన్నాళ్లకు, ఇన్నేళ్లకు ఈ విలేఖరికి మొదటిసారిగా అర్థమైంది, హృదయగతంగా అనుభూతమైంది-కవికోకిల దువ్వూరురామిరెడ్డిగారు యెంతటి గొప్పైన అభ్యుదయవాదోననే విషయం. కవికోకిల బిరుదు కవిత్వాన్నిబట్టేవచ్చినా; మరి ఉండి తెలుగుదేశంలో వైజ్ఞానికశాస్త్ర విషయాల ప్రచారానికి యీ రూపంగా ప్రోత్సాహమిస్తున్నాడు.

ఈతెలుగు పాలంలో, అద్వితీయమైన మన గ్రామీణజనంలో శాస్త్రీయదృక్పథం, సైన్సు-టెక్నాలజీలకు సంబంధించిన



కవికోకిల దువ్వూరు రామిరెడ్డి– కవితా ప్రతిభాశాలి; మరణించి తెలుగులో శాస్త్ర రచనోద్యమానికి ప్రోత్సాహకుడుగా నిల్చివున్నాడు.

విజ్ఞానం పరివర్ధిల్లాలని, వ్యాపించాలని ఆయన కలలుగన్నాడు, తపనపడ్డాడు, ఆరాటపడ్డాడు. అయితే ఆయన బ్రతికుండగా ఆ మార్గంలో ఆయన అనుకొన్నంతగా పెద్దగా కృషిచేయలేక పోయాడు. తను ఉద్యోగం గ్రాడ్యుయేట్ అయినా, ఆరోజుల్లోనే మద్రాసు రేడియో స్టేషను ఏర్పాటుకముందే జర్మనీనుంచి రేడియో పరికరాలను తెప్పించి వాటిని జతచేసి రేడియోగాచేసి 1929 లోనే నెల్లూరు మున్సిపాల్టీకి బహూకరించాడు.

అంతేకాదు, నెల్లూరులో ఒక కెమెరా ఫ్యాక్టరీ నిర్మించాలని కలలుగన్నాడు. ఆ మార్గంలో పయనించేదానికి ముందుగానే కవిత్వం తనను మరులుగొన్నది. బ్రతికుండగా చేయలేనిపనిని చనిపోయిన తర్వాత చేయాలనుకున్నాడు.

తన కవిత్వ గ్రంథాలద్వారా, తాను సినిమాలకు వ్రాసిన పాటలద్వారా, తను నిర్వహించిన సినిమా దర్శకత్వంద్వారా సంపాదించిన స్వార్జితం పదివేల రూపాయలుగా అంచనావేసి, ఆ పదివేలతో ఒక 'నిధి'గా ఏర్పాటయింది, దానినుండివచ్చే రాబడితో ఏటేటా ఒక వైజ్ఞానికశాస్త్ర రచయితను, ప్రత్యేకించి వైజ్ఞానిక శాస్త్ర విషయాలను తెలుగులో సులభగ్రాహ్యంగా వ్రాసిన రచయితకు ప్రోత్సాహకరంగా వుండేటట్లు నగదు బహుమానంతో సన్మానించదలచాడు. ఇట్లా తాను స్వయంగా కవియైవుండికూడా సైన్సుపట్ల యింతటి ప్రగాఢమైన అభిమానదృష్టిని, గౌరవ ప్రతిపత్తిని వ్యక్తంచేశారంటే ఆయన అభ్యుదయ దృక్పథం ఎంత విశాలమైందో ఎంత విలువైనదో యిన్నాళ్లకైనా అర్థమవుతున్నది.

కాలేజిస్థాయిలో తెలుగులో సైన్సును

—తరువ 8 వ పేజీలో

నెల్లూరు మునిసిపల్ విషయాలు

గత మాసాంతంలో నెల్లూరుమున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చకువచ్చిన కొన్ని విషయాలు: —

నెల్లూరు టౌనుకు సంబంధించినంత వరకు— ప్రభుత్వం చెప్పిన నిష్పత్తి నిబంధనల ప్రకారం, ప్రాథమిక పాఠశాలల్లో పిడుగురు టీచర్లు అదనంగా కావల్సివుందం టూ-టాకై నెల్లూరే మ్యునిసిపాల్టీవారు డి. ఇ. వో. గారికి వ్రాశారట, ఇంత వరకూ అంతులేదట. ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారంగా చూచినా కూడా పాఠశాలల్లో వుండాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య చాలాస్వల్పం. (ప్రతి 45 మంది విద్యార్థులకూ ఒక ఉపాధ్యాయుడు కావాలి వుండాలనేది ప్రభుత్వ నిబంధన.)

ఈ నిబంధన ప్రకారంగా చూచినా నెల్లూరు మున్సిపల్ పాఠశాలలకు యింకా 7 గురు ఉపాధ్యాయులు కావల్సివుంది. టీచర్లువుండి పాఠశాలలు నడుస్తున్నట్లే; టీచర్లు లేకపోయినా అట్లానేనడుస్తుండడం ఆశ్చర్యమేమరి.

—తరువ 10 వ పేజీలో

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు

వేలం నోటీసు

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, ముంగమూరు గ్రామ కాపురస్థులు శ్రీ యల్. వి. రమణారెడ్డిగారినుండి రావలసిన యిన్‌కంటాక్సు బాకీ రూ. 23,214/- లు వసూలు నిమిత్తం సదరు శ్రీ యల్. వి. రమణారెడ్డి గారి తాలూకు ఈ దిగువ చూపబడిన స్థిరాస్తి టాక్సురికవరి యిన్‌స్పెక్టరు, టాక్సురికవరి స్క్వాడ్, నెల్లూరువారిచే 11-11-68 తేది పగలు 2-30 గంటలకు బహిరంగముగా ముంగమూరు గ్రామ చావడివద్ద యాలము వేయబడును.

స్థిరాస్తి వివరము:-

నెల్లూరుజిల్లా, కావలితాలూకా, ముంగమూరు గ్రామములోని భూములు:-

పట్టా నెంబరు	సర్వే నెంబరు	పూర్తి విస్తీర్ణము	వేలంనకు తేబడిన విస్తీర్ణము	శిస్తు రూ. పై.	
136	314/A	య 3—40 ట్లు	య 3-40 ట్లు	41-62	మాగాణి
	316/2	య 0—44 ట్లు	య 0-44 ట్లు	5-39	,,
	321/1	య 2—22 ట్లు	య 2-22 ట్లు	27-17	,,
	321/2	య 0—08 ట్లు	య 0-08 ట్లు	0-98	,,
	174/2	య 2—76 ట్లు	య 2-76 ట్లు	33-78	,,
	175/2	య 2—20 ట్లు	య 2-20 ట్లు	26-93	,,
288	457	య 3—18 ట్లు	య 2-28 ట్లు	88-40 (457, 458, 459/2)	,,
	458	య 3—48 ట్లు	య 3-48 ట్లు		
	459/2	య 0—27 ట్లు	య 0-27 ట్లు		
159	65/1	య 3—34 ట్లు	య 0-60 ట్లు	7-34	,,
349	322	య 3—72 ట్లు	య 3-72 ట్లు	45-53	,,
		—మొత్తం	య 21-45 ట్లు (లేక 8.68 హె.)		

వేలమునందు పాల్గొనదలచినవారు పూర్తి వివరములను టాక్సురికవరి ఇన్‌స్పెక్టరు, టాక్సురికవరి స్క్వాడ్, నెల్లూరువారినుండి తెలిసికొనవచ్చును.

—పి. యన్. మూర్తి.

టాక్సురికవరి ఆఫీసరు - విజయవాడ.



- సూళ్లూరుపేటలో జింజరు, బ్రాంది ప్రవాహం-కాంగ్రెస్‌వాది ముద్దాయి
- స్వర్ణపతక విజేత వెంకటగిరి రాజ కుమారునికి మాతృసంస్థ సన్మానం
- విద్యానగర్ కళాశాల ప్లానింగ్‌ఫోరం
- కలికవాయి బిట్రగుంట అధ్యక్షునిపై ధన దుర్వినియోగం కేసు త్రోసివేత
- దర్శితాలూకాలో మంత్రిద్వయం
- నేరేళకాల్వ వంతెన-మంత్రి జె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం
- త్రోసివేయబడిన రెండునేరాలు
- సమితులలో వివిధ వుత్సవాలు

సూళ్లూరుపేట బ్రాంది

సూళ్లూరుపేట ఎప్పుడూ తాగుబోతులకు, జింజరు బ్రాంది నిల్వలకు, కాపుకు సారాయి వుత్పత్తి విక్రయాలకు నిలయంగా వుంటుంది. సరిహద్దు పట్టణం కాబట్టి మద్రాసు వ్యాపారం జోరుగా వుంటుంది. అంటే మద్రాసులో సాధ్యంకానిపని



మిల్లర్ స్వర్ణపతకం అందుకున్న చిరంజీవి సాయిరాం యాచేంద్ర

ఆంధ్రలో సాధ్యమవుతున్నదన్నమాట. మరొక రకంగా చెప్పుకోవలసివస్తే మద్య నిషేధం మద్రాసులో అమలుజరుగుతున్నంత కఠినంగా ఆంధ్రలో అమలు జరగడంలేదన్నమాట అందువల్లే ఎప్పుడు ప్రొహిబిషన్‌వాళ్ళు పొరపాటున దాడి చేసినా వందలు వేల సంఖ్యలో సీసాలు పట్టుబడుతుంటాయి. పట్టుబడేవే ఇంత పెద్ద సంఖ్యలోవుంటే, పట్టుబడనివి ఇంకెంతగా వుండాల్నో వూహించదగిన విషయంకాదు. మొత్తానికి సూళ్ళూరుపేటలో సారాయి నిరంతరం ప్రవహిస్తున్నట్లే!

గత 27 తేది ప్రొహిబిషన్‌శాఖవాళ్ళు దాడిచేసి ముగ్గురు ఇండ్లలో జింజరు, బ్రాంది వగైరా సీసాలు షుమారు 4 వేల దాకా పట్టుకున్నారట. ఇందులో సిగ్గు మాలిన విషయం? మోచేతిలావు ఖద్దరు గుడ్డలు కట్టుకునే ఒక చాల పాత కాంగ్రెస్ వాది, అప్పుడప్పుడూ పత్రికా సంపాదకుడుగాకూడా వెలగబెట్టే ఒక వ్యక్తి వుండడం. వీరిగారింట్లో 300 జింజరు సీసాలు, 20 కాటోలు బ్రాందిబాటిల్స్ వుండినాయట. ఈయనగారిని అరెస్టుచేసి, కొంచంసేపు స్టేషన్‌లో విగించారటకూడా. తర్వాత జామీనుమీద విడుదలైనట్లున్నాడు. ఈయనపేరు ఇవ్వడం అంటే, కాంగ్రెస్‌నే మానభంగంచేయడంగా వుంటుంది. అందువల్ల వదిలేస్తాము. ఇంకొకాయన యింట్లో 3 వేల సీసాలు దొరికాయట. మరొక శెట్టి గారింట్లో 400 సీసాలు పట్టుబడ్డాయట. ఇదీ సంగతి!

—ఓ. వి.

వెంకటగిరి సన్మానం

మద్రాసు వివేకానంద కళాశాల విద్యార్థిగా బి. ఏ. తత్వశాస్త్రంలో ప్రథముడుగావచ్చి, డాక్టరు మిల్లరు స్వర్ణపతకం అందుకున్న, వెంకటగిరి సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణ యాచేంద్ర కుమారుడు చిరంజీవి సాయిరాం యాచేంద్రను, మాతృసంస్థయైన ఆర్. వి. ఎం. హైస్కూలు అధ్యాపక, విద్యార్థి బృందం ఘనంగా సన్మానించి మురిసిపోయింది.

5 తేది జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి వెంకటగిరి విశ్వోదయ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కె. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. హైస్కూలు సారస్వత సంఘం సన్మాన పత్రంతో అభినందించగా, ఉపాధ్యాయ బృందం తమ పూర్వశిష్యునికి అభినందనపత్రం అందజేసి ఆశీర్వదించింది. ప్రధానోపాధ్యాయుడు కె. వి. ఎస్. ధర్మారావు, వి. వి. రాఘవన్, వి. ఎస్. శాస్త్రి గారలు సాయి

—తరువ 11 వ పేజీలో

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00.
6 మాసములకు	రు. 8-00.
విడిప్రతి	0-30 పై.

The Nellore Tyre Dealers' Syndicate

The Syndicate will be functioning at the office of Messrs Sawhney Trading Co. Pvt. Ltd. Kapu Street, Nellore, from 15th November 1968 between 10 a.m. to 12-00 noon on every week days.

Tyres and Tubes will be registered for supply only for the vehicles registered in Nellore District.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో
E. P. No. 100 of 1967.

O. S. No. 66 of 1944.

వల్లంరెడ్డి ఆదెమ్మ —పిటీషనరు.
వల్లంరెడ్డి వరదారెడ్డి —రెస్పాండెంటు.

యీ డిక్రిజారీకిగా షెడ్యూలు దాఖలా ఆస్తిని 25-11-68 తేదిన పై కోర్టువద్ద యేలము వేయబడును.

షెడ్యూలు :–

నెల్లూరు తాలూకా, ముదివర్తిపాళెం గ్రామంలోని కోరుమాగాణి:–

సర్వే నె. 66-A రు,	య 1-87 ట్లు.
సర్వే నె. 247/E-1 రు,	య 0-69 ట్లు,
సర్వే నె. 249-A రు,	య 0-98 ట్లు,
సర్వే నె 249-D రు,	య 0-48 ట్లు,
సర్వే నె 68/2-A-2 రు,	య 0-22 ట్లు.
సర్వే నె. 68/2-B రు,	య 0-42 ట్లు,
సర్వే నె. 67 రు,	య 0-93 ట్లు,
సర్వే నె. 68/2-A-1 రు,	య 0-88 ట్లు,
సర్వే నె. 68/2-D రు,	య 0-29 ట్లు,
సర్వే నె 245/1-B రు,	య 0-97 ట్లు,
సర్వే నె 245/2 రు,	య 0-86 ట్లు,
సర్వే నె. 68/2-C రు,	య 0-30 ట్లు,
—కుల్లు:-	య 8-39 ట్లు.

24-3-67 తేది గల రూ. 9500/- లకు అనుమానమునకు, 30-2-1962 తేదిగల రూ. 1500/- లు సర్కారు బాకీ లోబడి వేలము వేయబడును. డిక్రీదారు విలువ పై రెండు బాకీట్టులకులోబడి రు. 10,000/- అమీనా విలువ రు. 33,560/- లు.

—మేనకూరు మోహనరామరెడ్డి,
పిటీషనరు అడ్వకేటు.

ఏలూరు డి॥ ము॥ కోర్టులో
E. P. 405 of 67. Sc. 300 of 65.

పోతుకూచి బావన్నశాస్త్రి —వాది.
దెయ్యా గవరమ్మ —ప్రతివాది.

యీ నెంబరు డిక్రిజారీకిగాను ప్రతివాది తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా యిల్లు కోర్టువారివల్ల 25-11-68 తేదిన యేలము వేయబడును. కావలసిన వారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు:–

ప॥ గో॥ జిల్లా, భీమడోలు సబు డి॥ పోతుకూచివారి కన్నాపురం అగ్రహారం గ్రామములోని వాది తాలూకు స్థలములో ప్రతివాది నిర్మించుకున్న యిల్లు-స్థలము నకు హద్దులు:-[తూ] సుంకర లక్ష్మయ్య గారి స్థలము [ద] దెయ్యాల ముక్కయ్య స్థలము [ప] పోతుకూచి వెంకటసుబ్బయ్య గారి స్థలము [ఉ] పోతుకూచి రామలింగేశ్వరరావుగారి స్థలము. యీ హద్దులమధ్య వాదితాలూకు 300 చ. గల స్థలములోని ప్రతివాదితాలూకు తాటియాకులపాక. దీని తాలూకు యావత్తు కల్పసామానులు, తలుపులు, ద్వారబంధములు సహా.

—వాది కిమ్మతు రు. 100/- లు.
— అమీనా కిమ్మతు రు. 200/- లు.

—కొల్లపాలెపు వెంకటసుబ్బారావు,
వాది అడ్వకేటు.

నెల్లూరు కబుర్లు
విలేఖరుడు

మంత్రి రఘునాథరెడ్డి

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డిగారు మొన్న 6 తేది సాయంత్రం హైదరాబాదు వెళ్ళారు. వీరి కార్యక్రమాలు కొన్ని గాలివానకు రద్దయినా, మరికొన్ని యథావిధిగానే జరిగాయి. వాటి వివరాలు మరువారం.

ఆనం సంజీవరెడ్డి జన్మదినోత్సవం

అధికారంలోవున్న వారికి పొరతుబవస్తే రోజులివి; అధికారంలోవున్న వారికి జన్మదినపండుగలు జరిగే రోజులివి. అటువంటిది ఏమీలేని ఆనం సంజీవరెడ్డిగారి జన్మదినోత్సవమనేసరికి, కొంత తొట్రుపాటు కలిగింది. అధికారానికి రాగలడనే ఆశతో ఏమైనా ఆడ్వాన్సుగా జరుపుతున్నారేమోనని, ఏమీలేకుంటే ఎందుకు జరుపుతారులే అని సర్దుకున్నాను.

ఇంతకూ ఇన్నేళ్ళుగా ఆనం సంజీవరెడ్డి ఏరోజున పుట్టారో ఎవరికి తెలియదు; ఎవరూ పట్టించుకోలేదు, కనుక ఆయన కూడా పట్టించుకున్నట్టులేదు. పైగా ఆయనకు ఇష్టమూలేదు. అందువల్లనే యింతకు ముందెన్నడూ, ఆరోజుల్లోకూడా, ఆయన జన్మదినోత్సవం జరిగినట్టులేదు.

ఆయన అనుచరులు, యూత్‌కాంగ్రెస్ ఎల్. వి. కృష్ణారెడ్డిగారు ఎట్లనో పరిశోధనచేసి యింతవరకూ అజ్ఞాతంగా వుండిన ఆయన పుట్టినతేదీని బయటకు లాగి, బ్రహ్మాండమైన ఉత్సాహమేస్తేసి, తన స్వగృహంలో సంజీవరెడ్డిగారి జన్మదినోత్సవాన్ని జరిపి, టీపార్టీకూడా ఏర్పాటుచేసి, కేంద్రమంత్రి రఘునాథరెడ్డిగార్ని ఆహ్వానించుకొచ్చి, శ్రీ సంజీవరెడ్డికి ఇద్దరు కండువాలిచ్చి, పంచె, ఆపిల్‌పండుతో నైవేద్యమిచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు.

అంతేకాదు; పెద్దంచేత పుననాస్యా లిప్పించి ఆశీరక్షతలు చల్లించారు. ముందుగా మంత్రి రఘునాథరెడ్డిగారు సంజీవరెడ్డిగారు యింకా అభివృద్ధిలోకొచ్చి శతవృద్ధుడైనా జన్మదినోత్సవాలు జరుపుకోవాలనే ఆకాంక్షను వెల్లడించారు. ఆర్. ఎల్. రెడ్డిగారు ఆశీర్వచనాలు పల్కుతూ రాజకీయాల్లో వెనకున్నా ముందున్నా జిల్లాలో ఆనంవాళ్ళను తప్పిపోయేటట్లు కనపడ్డం లేదన్నారు.

ఆఖర్లో జి. ప. ఛేర్మెన్ చంద్రశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ సంజీవరెడ్డితో తనకుగల రాజకీయ మిత్రత్వాన్నిమాత్రం నెమరువేసుకుంటూ మాట్లాడారు. స్వర్గీయ పి. సి. సుబ్బారెడ్డి వారసుడుగా సంజీవరెడ్డిగారు జిల్లాకు పనిచేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

సంజీవరెడ్డి కృతజ్ఞతలుచెప్తూ చాల ముక్తసరిగా సౌమ్యంగా మాట్లాడారు.

ఈ నవంబరు 6 తేదితో సంజీవరెడ్డికి 45 ఏళ్లు నిండాయట. ఈ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని సంజీవరెడ్డికి హార్దికాభినందనలు అందజేస్తున్నాము.

గాలి–వాన

వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్పినంతగా రాకపోయినా, 6 తేది నెల్లూరు గాలి-వానకు గురైయింది. 100 కిలో మీటర్ల గాలి వీస్తుందన్నారు; కాని 45 కి. మీ. కాకోలు వీచింది; దానికే అరటితోటలు ధ్వంసమై, విపరీతంగా నష్టం సంభవించింది. వర్షంకూడా ఆరోజు షుమారు 3 పదున్లు తర్వాత ఒకపదును వుంటుంది. అయితే ఇది జిల్లావ్యాప్తంగా వుంది. తుపాను నెల్లూరువద్ద తీరాన్ని దాటిందన్నారు. ఆ సమయంలో బాగ ఎండ కాస్తుండినది.

మొత్తానికి నెల్లూరుకు తుపాను తాకిడి తప్పిపోయింది.

"ఎండమావులు"

శ్రీ గిద్దలూరు గోపాలరావు ఇతివృత్తాలను ఎట్లా వూహిస్తాడో ఏమోకాని, చాలచక్కగా, సహజంగా వుంటాయి. చిన్నకథలు, నాటికలు వ్రాయడంలో సిద్ధహస్తుడు. ఒకచిన్న 'సస్పెన్సు' నన్నివేశంతో కథను, నాటికను రక్తిగట్టించ కలుగుతాడు. ఎన్. జి. ఓ. గా ఫైళ్లలో పడి నగ్గకుంటే రోజు ఒక నాటకం వ్రాయమన్నా వ్రాయగలిగిన సత్తావున్న వాడు.

ఆ గోపాలరావుగారి తాజా నాటకం 'ఎండమావులు' మొన్న 5 తేది శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారి అధ్యక్షతన; మన సినీ నటుడు శ్రీ రాజనాల, మన సినీ దర్శకుడు శ్రీ ఆమంచర్ల శేషగిరిరావుగారల సాన్నిధ్యంలో ప్రదర్శితమైంది. నాలుగే నాలుగు పాత్రలమధ్య నడచిన ఈ కథ, నవీనంగా వున్న యీ ఇతివృత్తం, ప్రదర్శనంలో కూడా ప్రశంసలనందుకొన్నది. రాజనాల, శేషగిరిరావుగారలు కొత్తకథతో, పరిమితమైన పాత్రలతో ఇంత చక్కగా రక్తి కట్టించిన గోపాలరావును అభినందించారు.

ఉద్యోగ విరమణ

గత మూడేళ్ళుగా నెల్లూరు జి. ప. కార్యదర్శిగా వుండిన శ్రీ పి. కృష్ణరావు బి. ఏ; బి. ఎల్. ఈ నవంబరు 1 తేదితో వుద్యోగ విరమణచేశారు. ఇటీవల కొన్నేళ్లుగా జి. ప. డోలాందోళిత వ్యవహారాల్లో వొపిగ్గా తొలగతోసుకుంటూ తన వుద్యోగధర్మాన్ని నిర్వర్తించారు శ్రీ కృష్ణరావు.

1944 లో తొలుత వెంకటగిరి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగాచేరి, నెల్లూరు జిల్లాలోనే అనేక వుద్యోగాలు నిర్వహించి కడకు యిక్కడే రిటైరయ్యారు. రిటైరనంతరంకూడా నెల్లూర్లోనే వుంటారట. కృష్ణరావుగారికి 55 ఏళ్లు నిండాయంటే నమ్మలేము!

డాక్టరు చెంచుసుబ్బమ్మ

డాక్టరంటే ఎం. బి. బి. ఎస్. డాక్టర్ అనుకుంటారేమో, కాదు - తత్వశాస్త్రంలో డాక్టరేట్ పొందిన విదుషీమణి పి. చెంచుసుబ్బమ్మగారు. ప్రస్తుతం వి. ఆర్. కాలేజిలో లెక్చరరుగా వుంటున్నారు. వీరు కొంతకాలం విశ్వేదు మలయాళస్వామి ఆశ్రమవాసిగా వేదాంత మార్గంలో గడిపారు. సంస్కృతంలో డాక్టరేట్ పట్టాపొంది ప్రస్తుతం అమెరికాలో వుంటున్న డాక్టర్ డి. సి. సరస్వతి తర్వాత ఫిలాసఫీలో డాక్టరేట్ పొందిన తొలి నెల్లూరు మహిళ బహుశా చెంచుసుబ్బమ్మగారే అవుతారు. ఈమె పరిశోధనాంశం- విద్యారణ్య స్వాములవారి గురువు శంకరానంద స్వాములవారు రచించిన సంస్కృత గ్రంథం'ఆత్మపురాణం'. వారి థీసిస్‌పేరు- 'The study of Athma purana'- మద్రాసు విశ్వవిద్యాలయంలో ఆచార్య టి. ఎం. పి. మహదేవన్‌గారి పర్యవేక్షణలో చెంచుసుబ్బమ్మగారు పరిశోధన చేశారు.

ఆనముడుగు కొట్లాట

1958 నుండి రిజిష్టర్డ్ కవులుద్వారా దేవాలయంభూములు సాగుచేస్తున్న దువ్వూరు బాలకిలామరెడ్డిని వైదొలగించడానికి, మేనేజింగ్ ట్రస్టీఅయిన తిరుమూరు దశరథరామరెడ్డి, దున్నుతున్న నాగేళ్ళను దౌర్జన్యంగా ఆక్రమించవూనడంతో, ఇరువర్గాలమధ్య ఘర్షణజరిగి; ఐదుగురు, ఇటు ఐదుగురు గాయపడి పెద్దాసుపత్రిలోను; దశరథరామరెడ్డివర్గానికి చెందిన మరిద్దరు ప్రయివేటు ఆస్పత్రిలోను చికిత్స పొందుతున్నారట.

పోలీస్ పార్టీ హుటాహుటిని అంతా సద్దుమణగగా, ఆ సమయంలో అక్కడుండిన 32 మందిని అరెస్టుచేసి, జామీనుమీద వదిలేయడం జరిగిందట.

ఈమధ్య పెనుబల్లిలో కూడా ఒక కొట్లాట. వీటివల్ల ఏమిసుఖమో, ఏమి ఆనందమో మరి!

సానుభూతి

ప్రోగ్రసివ్ యూనియన్ కార్యదర్శి, సర్వమిత్రులైన శ్రీ కురుగంటి తిరుపతిరెడ్డిగారి వృద్ధమాత లక్ష్మీదేవమ్మ కాలధర్మంచెందింది. తల్లిని కోల్పోయిన తిరుపతిరెడ్డిగారికి మా సానుభూతి.

• • •

కోవూరు, శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డి గారి సోదరులు నన్నపరెడ్డి వెంకురెడ్డిగారు గత 28 తేది మరణించారు.

పెండ్లిండ్లు
(7 వ పేజీ కొరవ)

టూరు జిల్లా కారుమంచి విద్యాధికుడు శ్రీ మల్లవరపు కోటిరెడ్డి ఎం. ఎస్‌సి. కి నవంబరు 2 తేది 'విశ్వోదయ' లో వివాహం జరిగింది.

గూడూరు వరుడు– వరంగల్ పెండ్లి

సౌమ్యుడు, స్నేహశీలి, మైకావ్యాపారి శ్రీ ఎస్. బలరామయ్యగారి కుమారుడు, ఎలక్ట్రిసిటీ శాఖలో జూనియర్ ఇంజనీరు అయిన శ్రీ బాలసుబ్రహ్మణ్యం బి. ఇ. కి; కేంద్ర ప్రభుత్వంలో డిప్యూటీ పోలీస్‌సూపరింటెండెంటుగా వరంగల్‌లో వుంటున్న శ్రీ టి. సూర్యనారాయణగారి కుమార్తె, విద్యావతి సౌభాగ్యవతి శీల బి. ఎ. కు, 30 తేది హనుమకొండలో వివాహం జరిగింది.

కేసరి వారి పరిణయం

స్వతంత్ర్యం తర్వాత కూడా ఖద్దరు ప్రతాన్ని వీడని కావలి కాంగ్రెస్‌వాది, పద్యగతాత్మకంగా పువ్యాసాన్ని ధంచే శ్రీ కేసరి వెంకటరామయ్యగారి తన పుత్రిక రామసుబ్బు అనే మాలతికి; కడప రైస్‌రిసర్చిస్టేషన్‌లో సైంటిఫిక్ అసిస్టెంటుగా వున్న కొరవి రాధాకృష్ణమూర్తి బి. ఎస్‌సి. (ఆనర్స్), ఎ. జి. అండ్ ఎ. హెచ్. కి 30 తేది నెల్లూరులో వివాహం జరిపారు. బ్రాహ్మణ పెళ్ళి– ఎడతెగకుండావుండినది

ఆదిమూర్తిపురం పెండ్లి

వయస్సుచుల్కిలా, పుర్వాపరం తరగని సత్ బ్రాహ్మడు శ్రీ వేములపాటి సుబ్బరాయుడుగారి కుమారుడు; అంటే, మన కమ్యూనిస్టు – న్యాయవాదమిత్రుడు శ్రీ అనంతరామయ్య తమ్ముడు చిరంజీవి వెంకటరమణయ్యకు; నెల్లూరు మూలాపేట వాసి శ్రీ అవంచ వెంకటసుబ్బయ్యగారి కుమార్తె సౌభాగ్యవతి ద్రౌపదికి నెల్లూరు లోనే పెండ్లి నరాస్త్రీయంగా, సాంప్రదాయకంగా జరిగింది.



నిస్వార్థ ప్రజాసేవతో 69 ఏండ్లు నిండిన రంగాజీకి మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

"షా ఫీ స్టోర్సు"

ప్రొప్రయిటరు : టి. రాఘవయ్య.
మెయిన్ డిపో- బృందావనం- నెల్లూరు.

బ్రాంచీలు:-
(1) ట్రంకురోడ్డు —నెల్లూరు.
(2) నె. 17, జి. కార్‌స్ట్రీట్- తిరుపతి

పై పేరుమీద అనగా ('షా ఫీ స్టోర్సు') నేను తప్ప మరి యెవ్వరూ నెయ్యి - వెన్న వ్యాపారము చేయుటకు వీలులేదు.

డాకుమెంటు నె. 4672/68 రు క్రింద ట్రేడ్‌మార్కు రిజిస్ట్రేషన్ బ్యూరో వారి ద్వారా పై పేరున 26-9-1968 తేదిన రిజిస్టరు చేసుకోవడ మయినది.

ఇందుకు విరుద్ధముగా ఎవ్వరైనను పై పేరుతో వెన్న-నెయ్యి వ్యాపారము చేసిన యెడల, అట్టివారు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియచేయడమయినది.

ఇట్లు,
టి. రాఘవయ్య.

Andhra Pradesh State Electricity Board

TENDER NOTICE

For 'White Washing to residential and non-residential Buildings' at Nellore Thermal Station.

Specification No. 4/68.

Sealed Tenders For "White Washing to Residencial and Non-Residential Buildings at Nellore Thermal Station, Kovur, Nellore (Dist.) will be Received by the undersigned upto 12-00 noon on 18-11-68 and will be opened at 3-00 p. m. on the same day in the presence of such of the Tenderers or their authorised representatives who may be present. Tender Specification and Schedules will be available for sale from 8-11-68 to 16-11-68 at the office of the Divisional Engineer, operation and Maintenance, Fathekhanpet, Nellore on payment of Rs. 5-15 in cash. Tenders not received in accordance with the detailed instructions given in tender specification will be summarily rejected.

The undersigned reserves the right to reject any or all the Tenders without assigning any reason.

—G. SURYA RAO,
Divisional Electrical Engineer,
Operation & Maintenance,
Nellore Thermal Station.

Tel: 467.
Fathekhanpet,
Nellore.



శ్రీ వేములపాటి సుబ్బారాయుడు కుమారుడు శ్రీ వెంకటరమణయ్య, సౌ. ద్రౌపది.



పూర్ణ పెండ్లి

సామాన్యమైన వ్యక్తిలో ఎంతప్రజ్ఞ దాగివుంటుందో పూర్ణ బిస్కెట్ ఫ్యాక్టరీ యజమాని శ్రీ కోట సుబ్బ్రహ్మణ్యమే ప్రత్యక్ష తార్కాణం. పెద్దవాళ్ళవృత్తినే సుబ్రహ్మణ్యమూ అవలంబించివుంటే, ఎక్కడో ఈదూరువంటి గ్రామంలో ఒక చిల్లరకొట్టు పెట్టుకొని, ఉప్పు మిరపకాయ చింతపండు అమ్ముకుంటుండవలసింది. కాని సుబ్రహ్మణ్యంలో నివురు కప్పివుండిన ప్రతిభాసామర్థ్యాలు అతనిని మరొక దారికి మరలించాయి. ఒకసారి సుబ్రహ్మణ్యాన్ని ప్రశ్నించాను-బిస్కెట్‌ల ఉత్పత్తి వ్యాపారాలకు ఎట్లా వచ్చావని. చిన్నప్పుడు తనవూరికి ఒక సాహెబువచ్చి బిస్కెట్‌లు అమ్ముతుండేవాడట. కొనుక్కొతిని గమ్మునుండాల్సిన సుబ్రహ్మణ్యానికి ఒక ఆలోచనవచ్చింది. -ఈ బిస్కెట్లను మనం ఎందుకు తయారుచేయకూడదు అని. ఆ చిన్ననాడు కలిగిన ఆలోచన, అతనిని పెద్ద బిస్కెట్ పుత్పత్తిదారుగా, వ్యాపారిగా చేసింది. ఈ నాడు 'పూర్ణ' అంటే పెద్ద పేరు. పెద్దపెద్ద బిస్కెట్ కంపెనీలకు తీసిపోనివిధంగా వుత్పత్తిని ప్రారంభించాడు; వ్యాపారాన్ని విస్తరింపజేశాడు; 'పూర్ణ' అంటే ఈనాడు అందరికీ పరిచితమైన పేరు చేశాడు. అంతటి స్వయం ప్రతిభాశాలి, అఖండ ప్రజ్ఞావంతుడు కాబట్టే సుబ్రహ్మణ్యం అంటే మాకు ఒక విధమైన అభిమానం.

ఆ సుబ్రహ్మణ్యంగారి కుమారుడు చిరంజీవి ప్రభాకరరావు బి. కాం. కు; ప్రొద్దుటూరు వధువు – శ్రీ నాగరూరు సంజీవరాయుడు శ్రేష్ఠి కుమార్తె సౌభాగ్యవతి అంబనదేవికి 31 తేదీ ఆర్య వైశ్య కళ్యాణ నిలయంలో వివాహం వైభవోపేతంగా జరిగింది. సుబ్రహ్మణ్యం సవత్సికంగా పెండ్లికి పిలవడమేకాదు, పెండ్లికివచ్చిన అహూతులను చాలచక్కగా మర్యాద చేశాడు.

ఈ వివాహాన్ని పురస్కరించుకొని 1 తేదీ లక్ష్మీపురంలోని తన గృహంలో మంచి సంగీత విందుచేశాడు. పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్దిసత్యం, రమణి అండ్ పార్టీవారల పాటకచ్చేరి వీనులవిందుగా వుండినది.

మార్కెటింగు సొసైటి వివాహం

మితభాషిత్వము, వ్యాపారచురత్వము కలిగిన జిల్లా మార్కెటింగు సొసైటి ప్రెసిడెంటు శ్రీ గువ్వల వెంకట సుబ్బారెడ్డిగారి తనయ సౌభాగ్యవతి లక్ష్మికి; ముంగమూరు శ్రీ ఎల్. వి. రమణారెడ్డిగారి తనయుడు శ్రీ పాండురంగారెడ్డికి 31 తేదీ పురమందిరంలో వివాహం జరిగింది. అదెక్కడి జన సమ్మర్దం! వచ్చినవారిని విగించి, భోజనం చేయించి పంపారు.

అత్తివరపువారి కల్యాణం

మాదరాజగూడూరువాసి, స్వర్గీయ అత్తివరపు వెంకటరామరెడ్డిగారి సోదరుడు శ్రీ వరదారెడ్డిగారి పుత్రుడు, అంటే శాసన మండలి సభ్యుడు శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి బావమరది, ఆయుష్మంతుడు హరనాథరెడ్డికి; బొడ్డువారిపాళెం, శ్రీ కోటంరెడ్డి రామరెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి లాలనకు 30 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది. పెద్దపెండ్లి.

కావలి పెండ్లి

కావలి శ్రీ కేతిరెడ్డి దశరథరామరెడ్డి సోదరి సౌభాగ్యవతి సులోచనకు, గుం

—తరువాయి 6 వ పేజీలో

జిల్లా రాజకీయాలు

(మొదటి పేజీతరువాయి)

మంతా ఇదిగానే కనపడుతుంది.

28 తేది నారపరెడ్డిగారి రాజీనామాలత తర్వాత మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, రేబాల దశరథరామరెడ్డిగారలు బ్రహ్మానందరెడ్డిగారిని కలుసుకొని జరిగినదంతా నివేదించారట. వీరు చెప్పాల్సింది చెప్పగా, ఆయన అడగాల్సింది అడిగి, చెప్పాల్సింది చెప్పాడట. సారాంశం-నెల్లూరులో జరగవలసిన జిల్లాకాంగ్రెస్ అధ్యక్ష కార్యవర్గ ఎన్నికలను హైదరాబాదు నుంచే ప్రకటించివేస్తానన్నాడట. 8 తేది రమ్మని వీరిని ఆదేశించాడట. పోయివున్నారు.

పిల్లుపోయి ఏమిచెప్పివచ్చారో ఏమోనని, సంజీవరెడ్డి-చంద్రశేఖరరెడ్డిగారలు ఒంగోలుకు చెప్పి హుటాహుటి హైదరాబాదుకు పరుగెత్తారు. ముఖ్యమంత్రిని దర్శించేసుకొని; నారపరెడ్డిగారి రాజీనామాతో తాము సహకరించలేదని దురభిప్రాయపడతారేమోనని చెప్పకోడానికి వచ్చాము; నారపరెడ్డిగారు తొమ్మిది స్థానాలు తీసుకొమన్నారు, సరే నన్నాము; అంతకుతప్ప మాకేమీ తెలియదు; మా అపరాధమూ ఏమీలేదు చిత్తగించవలెను మనవి చేసుకున్నారట. ముఖ్యమంత్రితో తామింకేమీ మాట్లాడలేదని, అంతే ప్రస్తావన రాలేదని సంజీవరెడ్డిగారు ఈవరికిలకుడికి చెప్పారు. చంద్రశేఖరరెడ్డిగారు మాత్రం తమ హైదరాబాదు ప్రయాణాన్నిగూర్చి యీవిధంగా చెప్పారు–

"ముఖ్యమంత్రి గారిని కలుసుకున్నాము. నేను, సంజీవరెడ్డి కలసి పనిచేసుకుంటాం, ఆశీర్వదించమనికోరాము. బ్రహ్మాండంగా ఆశీర్వదించారు"

అంటే చంద్రశేఖరరెడ్డిగారి మాటలను బట్టి, జిల్లా కాంగ్రెస్ ఎన్నిక వ్యవహారాలే కాకుండ, జిల్లా రాజకీయాల యావత్ ప్రస్తావన జరిగివుంటుందని పూహిస్తే పొరపాటు కాబోదు. అందులో ఏమేమివిషయాలొచ్చాయో, ఏమేమి చర్చలు జరిగాయో, భవిష్యత్తును గూర్చి ఏమేమి నిర్ణయాలు జరిగాయో మనకు తెలియదు. వీరిప్రత్యర్థులు మాత్రం, చెంచురామానాయుడుగారి మీద, తమమీద ముఖ్యమంత్రికి లేనిపోనివి చాడీలు చెప్పినద్వారాని, తమపట్ల ముఖ్యమంత్రిలో విముఖత కల్గించుటకు వీరు ప్రయత్నించేశారని ఆరోపిస్తున్నారు. జిల్లా పరిషత్తును, మునిసిపాలిటీని ఒక్కడుగు ముందుకు జరగనివ్వడం లేదనికూడా చెప్పినద్వారని వీరంటున్నారు. తాము అటువంటివాటికి పూనుకోలేదని సంజీవరెడ్డిగారుచెప్తున్నారు. ఈ వివాదంతో మనకు నిమిత్తంలేదు. మొత్తానికి సంజీవరెడ్డి-చంద్రశేఖరరెడ్డి గారలు ముఖ్యమంత్రిని ఆకస్మికంగా కలుసుకోవడంలో ఏదోవిశేషముండితీరాలని మాత్రం అనుకోవచ్చు.

సంజీవరెడ్డి, చంద్రశేఖరరెడ్డిగారలు ముఖ్యమంత్రిని కలసుకొని వచ్చాంతే; జి. సి. కొండయ్య, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, కుమారరాజా, దొడ్ల లక్ష్మినరసారెడ్డి ప్రభృతులు ముఖ్యమంత్రివద్దకు పోతుండినారట. వీరూ వాళ్లమీద ఏదో చెప్పివుంటారు. జి. వ. పరిపాలనను గూర్చి, చంద్రశేఖరరెడ్డి వైఖరినిగూర్చి చెప్పారనివదంతి. ఏమీ చెప్పకుంటే పోవడం ఎందుకు?

వీళ్ళతర్వాత శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి ఒక్కడు ముఖ్యమంత్రిని కలుసుకొని ఏకాంతంగా చాలసేపు మాట్లాడాడట. ఆఖరున చెంచురామానాయుడు గారుగూడా కలుసుకున్నట్లుంది. ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకోవడం, ఆ ఆరోపణలకు సంజాయిషీలు చెప్పుకోవడం దీనితో సరిపోతున్నది మన నాయకుల కాలమంతా! ముఖ్యమంత్రి దయ సంపాదించుకొనుటకు, ఒకరికంటే ఒకరు భృత్యానుభృత్యుల మన్నింపుకొనుటకు ఇరువర్గాలవారు ఆరాటపడుతున్నారు, తపనపడుతున్నారు, తంటాలు పడుతున్నారు! వున్నకాలంకాస్త నెల్లూరు-హైదరాబాదు మధ్య తిరగడానికి, ముఖ్యమంత్రి కొలువుచేయడానికి సరిపోయెనే,ఇక వీళ్లు జిల్లాలో పనిచేసేదెంది!!

★ ★ ★

జిల్లాకాంగ్రెస్ పదవులను సంజీవరెడ్డి వర్గంవారు అంత వ్యథాసంగా పరిగణిస్తున్నట్లు లేదు. కార్యవర్గ సభ్యత్వాల విషయంలో భేదంపెట్టారంటే, వచ్చేవి ఎందుకు పోనివ్వాలనేకాని, పట్టు దలవున్నట్లు కనుపించదు. తమకు 9 సీట్లు కావాలనేదికూడా నారపరెడ్డిగారి సూచనేకాని, వీరికోర్కెగా కన్పట్టులేదు. నారపరెడ్డిగారు సూచించారు, మేము వొప్పుకున్నాము అని సంజీవరెడ్డిగారనడంలో భావం ఇదేనని మా అభిప్రాయం. అంటే, వీరిపక్షంగా నారపరెడ్డిగారే బేరసదిసుకున్నారన్నమాట. మధ్యవర్తిగా వచ్చిన మనిషి ఇరువురికి న్యాయం కల్గించడం ధర్మం అనుకోండి. ఆ దృష్టితోనే నారపరెడ్డిగారు 9-9 ప్రతిపాదనచేసి వుంటారు. కాని నారపరెడ్డిగారు మధ్యవర్తిగానే వ్యవహరించారా, మధ్యవర్తిగానే వున్నారా అనే సందేహం కొందరిలో కలుగకపోలేదు. వారు ఒకవర్గాన్ని అభిమానిస్తున్నారని, ఒకవర్గానికి సహాయకులుగా వున్నారని భావిస్తున్నవారు లేకపోలేదు. మొన్న సంజీవరెడ్డి-చంద్రశేఖరరెడ్డిగారలు ఒంగోలుకుపోయి నారపరెడ్డిగారిని కలసుకోవాలని మొదట అనుకున్నారు; తీరాచూస్తే హైదరాబాదు చేరుకున్నారు. బహుశా ఇది నారపరెడ్డిగారి సలహాపై వుండవచ్చు. సంజీవరెడ్డి – చంద్రశేఖరరెడ్డి గారలకు ముఖ్యమంత్రివద్ద చొరవ కల్పించుటకు నారపరెడ్డిగారి సహాయ సహకారా లుండవచ్చు. దాన్నిఎవ్వరూ ఆక్షేపించరు; ముఖ్యమంత్రి మందిరావుకు సంజీవరెడ్డి – చంద్రశేఖరరెడ్డిగారలు ప్రాతం కావడానికి ఎవ్వరూ అసూయచెందరు. కాని, నారపరెడ్డిగారి మధ్యవర్తిత్వం గుడ్డుగారిపోలేదా అనే దొక్కటే సంశయం.

ఇప్పటి సమస్య జిల్లాకాంగ్రెస్ కాదనుకున్నాము. దానికోసంగా వీళ్ళెవ్వరూ హైదరాబాదుకు పరుగులు తీయడంలేదు; ముఖ్యమంత్రి ఇంటివద్ద పడిగాపులు కాయడంలేదు. జిల్లావిభాగము, ఆ తర్వాతి ఏర్పాట్లు; రాబోయే పంచాయతీ ఎన్నికలే ఈనాడు ఇరువురినీ ఆందోళన పరుస్తున్న సమస్యలు. వీటికి ప్రాబల్యంటే, పైవారి అండ అవసరమని వీరి అభిప్రాయం. అందుకే ఈ పాట్లన్నీ!

★ ★ ★

సంజీవరెడ్డి – చంద్రశేఖరరెడ్డి ఏకమైపోయారు. వీళ్ళు ఏకమైపోయినా కనుకోవడం ఇది రెండవసారి అయినా, ఈసారి కలయిక మాత్రం దృఢమైనదనే చెప్పవచ్చు. ఇంత సాహసంగా చెప్తున్నావని అనుకోకండి! అటువంటి పరిస్థితుల్లోనే చంద్రశేఖరరెడ్డి మారడమనండి, సంజీవరెడ్డి రాబట్టడమనండి జరిగింది. ఈ పరిస్థితులు పరిపక్వమయ్యేవరకు సంజీవరెడ్డి చూపిన నిగ్రహాన్ని, ప్రదర్శించిన నేర్పునుగొప్పగా ప్రశంసించక తప్పదు!

వీరిద్దరి కలయికవల్ల కొందరి గ్రూపు అనుబంధాలలో మార్పు వచ్చింది. ముఖ్యంగా గూడూరు శాసనసభ్యుడు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి; ఆయనకు సంబంధించినవారు. వీరు ఇంతవరకు సంజీవరెడ్డి అనుయాయులు; ఇక ముందు నాయుడుగారి వర్గీయులు. సంజీవరెడ్డిని చంద్రశేఖరరెడ్డి రహస్యంగా తొలుత కలసుకున్నప్పటినుండి, సంజీవరెడ్డితో రామచంద్రారెడ్డి సంబంధం సడలినట్లే. ఆనాడు ప్రారంభమైన సడలింపు, ఈనాడు మార్పుగా పరిపూర్తిఅయింది. జి. వ. వరకు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి చంద్రశేఖరరెడ్డి అభిమాని అని లెక్క. ఇప్పుడు దాన్ని లెక్కలోనుండి తొలగించుకోవచ్చు! ఇక సమితిరాజులు, చిల్లరమల్లర మనుషులు కొందరుండవచ్చు.

వెంకటగిరి యువరాజాల వైఖరి ఒకటుంది. జిల్లా కాంగ్రెస్ ఎన్నికల సందర్భంలోను, ఆతర్వాత హైదరాబాదులోను రాజకుమార్‌గారి రెండు గుర్రాల స్వారి, రెండు పడవల ప్రయాణం ఇరువర్గాలవారి నమ్మకాన్ని కోల్పోయినట్లుంది. వీరి ధోరణినిగూర్చి విన్నప్పుడు జుగుప్స కలిగింది. ఒక నిమిషం యిక్కడ మరునిమిషంలో అక్కడ ప్రత్యక్షం! ఇక్కడ వీళ్ళమనిషి, అక్కడ వాళ్లమనిషి!! ఇక్కడ వీరిది ఓటు, అక్కడ వారిది ఓటు!!! వీరి వైఖరినిగూర్చి, వీరి పాత్రనుగూర్చి, అందరిలో ఎంత తేలికాభిప్రాయం కలిగిందో, బహుశా వీరికి తెలిసివుండదు. ఉభయ భాషాప్రవీణత్వం వీరికెందుకవసరమైందో అర్థంకాదు. ఈ ప్రహసనం తర్వాత, ఇప్పుడు వీరూ ఒక ఖచ్చితమైన నిర్ణయానికొచ్చారని అన్నారు. మొన్న జి. సి. కొండయ్య, వేమారెడ్డి రామచంద్రారెడ్డి వగైరాలతోబాటు ముఖ్యమంత్రి వద్దకుపోయినవారిలో కుమారరాజాగారు కూడా ఒకరట. దీంనిబట్టి వీరు నాయుడుగారివర్గాన్ని అనుసరించుటకు నిర్ణయించుకున్నారనే అభిప్రాయం కలిగింది కుమారరాజా చాల ఖచ్చితమైన మనిషి అంటారు. రెండుమాటలు, ద్వంద్వనీతులు, భిన్న నడవడులు వారిస్వభావానికి విరుద్ధమంటారు. అందువల్ల కుమారరాజాగారు నాయుడుగారి వర్గీయులతో కలకాలం వుంటే, వారూ యిదమిద్ధంగా తేల్చుతున్నారనే అనుకోవలసి వుంటుంది.

ఇంకెన్ని మార్పులు, చేర్పులు జరుగబోతాయోగదా!

ప్రకటన

★ ★ ★

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయడమేమనగా:–

లేట్ లింగారెడ్డి వెంకటరెడ్డిగారికి సైదాపురం గ్రామంలోని సర్వే నెం. 585 రు, యె 7—01 సెంట్లు భూమిలో మైకామైనింగు లీజు రెన్యూవల్ పుత్తరువు కాలేదు, సదరు లింగారెడ్డి వెంకటరెడ్డి చనిపోయినందున వారి వారసులందరి సమ్మతిపై రెన్యూవల్ లీజులో తన కుమారుడు గోపాలరెడ్డిపేరు చేర్చబడియున్నది. లింగారెడ్డి వెంకటరెడ్డిని కోర్టువారు యిన్సాల్వెంటుగా తీర్మానించి తన కాలాకు యానదాస్తి అఫిషియల్ రిసీవరు వారికి వెస్టుకాబడి స్వాధీనము పొందియున్నారు. కాబట్టి సదరు మైనింగు లీజును లింగారెడ్డి గోపాలరెడ్డి ఏ విధమయిన వరాధీనములు చేసినను లింగారెడ్డి క్రెడిటర్లను బద్ధగించవు.

ఇట్లు,

లింగారెడ్డి వెంకటరెడ్డి క్రెడిటర్లు.

ఆలూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 11 of 68. O. S. 67 of 67.

బుశెట్టి ఈశ్వరయ్య (పురవ్) పెద్ద ఈశ్వరయ్య —వాది - డిక్రిహోల్డరు.

సోమన్న —ప్రతివాది - జె. డెట్టరు.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- వాది-డి. హో. ప్రతివాది-జె. డి. నుండి ఇ. పి. మొత్తము రాబట్టుకొనుటకు ఇ. పి. షెడ్యూలు ఆస్తి యాలమునకు తెచ్చినది. పైకోర్టులో కోర్టు ఆవరణంలో బహిరంగముగా 18-12-68 తేదిన పగలు 11 గంటల నుండి సా॥ 5 గంటల వరకు యాలం జరుగును. కావలసినవారు యాలములో కోర్టు రూల్సుకు (సి. పి. సి.) లోబడి పాల్గొనవచ్చును. యాలం ఆయకమునకు లోబడి వుండును.

షెడ్యూలు:-

కర్నూలుజిల్లా, ఆలూరు తాలూకా, ఆలూరు పంచాయతీలో యుండు యిల్లు వార్డు న. IV రు, డోర్ నె. 423 రు [తూ] గురవ్వయిల్లు [ప] రస్తా [ఉ] చిన్న నర్సప్ప యిల్లు [ద] భీమవ్వ యిల్లు. యిల్లు పడమర తలవాకిలిగలది. కొలతలు:- [తూ-ప] $4\frac{1}{2}$ గజాలు (4 . $12\frac{3}{8}$ మీ.) [ఉ - ద] $7\frac{1}{2}$ గజాలు (6 . $87\frac{1}{2}$ మీ.) అసెస్మెంటు నెం. 1199 రు. యాలములో తెలుపబడిన ఆయకమునకులోబడి జరుగును. అప్‌సెట్ ప్రైజు - మిగత వివరములు డిక్రిహోల్డరు అడ్వకేటుగారి ఆఫీసులో తెల్సుకొనేది.

—టి. క. ఈరన్న శెట్టి,
వాది అడ్వకేటు - ఆదవాని.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 11 of 1968.

(1) వెంగళత్తూరు మహాలక్ష్మమ్మ (2) వెంగళత్తూరు వెంకటసుబ్బరామయ్య (3) వెంగళత్తూరు వెంకటరమణయ్య (4) వెంగళత్తూరు కామేశ్వరి (3, 4 మైనర్లు అయినందున గార్డియను శర్లి నెం. 1.)

... —పిటిషనర్లు.

మొదటి పిటిషనరు యొక్క భర్తయున్నూ, 2 to 4 పిటిషనర్లయొక్క తండ్రియున్నూ అయినట్టి లేటు సుబ్రహ్మణ్యంగారికి Mica Export Promotion Council వారి వద్దనుండి రావలసిన రూ. 900/- లు రాబట్టుకొనుటకుగాను సక్సెషన్‌సర్టిఫికెట్టు యిప్పించవలెనికోరుచూ పిటిషనర్లు పై నెంబరు పిటిషను దాఖలుచేసి యున్నారు. అందులకు ఆక్షేపణలున్నచో 18-11-68 తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనవచ్చును.

—డి. వి. రమణయ్య,
పిటిషనర్ల తరపు అడ్వకేటు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00.
6 మాసములకు	రు. 8-00.
విడిప్రతి	0-30 పై.

కాళహస్తి డి॥ ము॥ కోర్టు

E. P. 33 of 68. O. S. 96 of 65.

వై. నారాయణస్వామినాయుడు —వాది.

వై. రామానాయుడు —ప్రతివాది.

వాదికి ప్రతివాదివల్ల చేరవలసిన డిక్రీ బాకీకిగాను ప్రతివాదియొక్క సొత్తులను వేలమునకుగాను హైకోర్టులో 18-11-68 తేదికి వాయిదా వేసియున్నది. పగలు 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటలు వరకు యాలము జరుగును. యాలములో పాడేవారు వచ్చి పాడవచ్చును.

షెడ్యూలు:—

చిత్తూరు డిస్ట్రిక్టు, కాళహస్తి సబ్ డి॥ కాళహస్తి తాలూకా, వేపూడివారి కండ్రిగ అనే బుచ్చినాయుడు కండ్రిగ గ్రామంలో యుండు ప్రతివాదికి బాధ్యపడి అతని అనుభవంలో యుండు భూములవివరం:—

P.No.	S.No.	Ex.	H.	V.
34/9, 35/23, 45, 36/150	203/6	0-56	227	150/-

[తూ] కృష్ణమనాయుడు శేషమనాయుడు నిమ్మతోట [ద] వెంకటసుబ్బానాయుడు నిమ్మతోట [ప] ధర్మానాయుడు నిమ్మతోట [ఉ] శేషమనాయుడు నిమ్మతోట యుండు ½ భాగం.

P.No.	S.R.	Ex.	H.	O.
33/7	201	0-10	40	100/-

[తూ] యా. కృష్ణమనాయుడు నిమ్మతోట [ద] యా. శేషమనాయుడు నిమ్మతోట [ప] జి. నారాయణస్వామి నాయుడు నిమ్మతోట [ఉ] వెంకటసుబ్బానాయుడు నిమ్మతోట.

E. C. From 2—10—53 to 2—10—65 S. R. O. Kalahasti.

V	P.	No.	S.R.O	
468	457	198/1962	203/6	0-88
			201/7	0-10

0-98 సెంట్లు 22-2-62 / 23-2-62 3, 4 అయిటం సొత్తులను ప్రతివాది తండ్రి సుబ్రమణ్యంనాయుడు రూ. 1700/- లకు అలవూలు వట్టమ్మకు 100.కి నెల 1-కి రూ. 1/- వంతున పెట్టియుండు అడుమానం లోబడి యాలము వేయవలెను. కోర్టువారి మతింపు:-

1-వ అయిటం రూ. 760/- లు.

2-వ అయిటం రూ. 250/- లు.

—కె. నారాయణస్వామినాయుడు,
అడ్వకేటు - కాళహస్తి.



కవి కోకిల

(5-వ పేజీ తరువాయి)

బోధించేదిపరుపై మనం యిన్నాళ్ళ తర్వాత యిప్పుడు యింకా తంటాలుపడుతుంటే, దిక్కుతోచక తారట్లాడుతుంటే, కవికోకిల యిరవైయేళ్ళ కితమే తెలుగులో శాస్త్ర రచనోద్యమానికి యింతటి ప్రోత్సాహాన్ని ప్రసాదించాడంటే ఆశ్చర్యమేస్తున్నది.

ఇంతవరకూ తెలుగులో శాస్త్రరచనలు చేసిన 12 మంది రచయితలు కవికోకిల పేర సన్మానింపబడ్డారు. ఇప్పుడు మొన్న జరిగింది 14 వ సన్మానం. 1967 సంవత్సరానికి డాక్టరు మహీధర నళినీమోహనరావుగారు, 1968 సంవత్సరానికి స్వర్గీయ శ్రీ వాత్సవగారు బహుమాన గ్రహీతలుగా నిర్ణయింపబడ్డారు. (శ్రీవాత్సవ కుమారులు వై. రాంచంద్ వచ్చి బహుమానాన్ని అందుకున్నారు.)

ఈ సంవత్సరం ప్రత్యేకత-సాంవత్సరిక బహుమానం 600 రూపాయలకు హెచ్చిందారు. అదేగాక వొక షీల్డుకూడా బహుమతి పురస్సరంగా యివ్వబడింది. అంటే, ఈ సంవత్సరం రెండేళ్ళకూకల్పి జరిగిన జంటసన్మానాలకు 12 వందల రూపాయలు, రెండు షీల్డులు యివ్వబడినాయన్నమాట. దీపావళి, గీపావళి నవలల పోటీల్లో నెగ్గికూర్చున్న కుర్రకారు కాలక్షేపపు నవలాకారులకు 3 వేలు 4 వేలు నగదు బహుమానాలు వెదజల్లబడుతున్న యీ నలీసురోజుల్లో యిది పెద్ద మొత్తంగా కనపడకపోవచ్చునేమోగానీ, నెల్లూరు కవిజయంతుల పారితోషికాలతో పోల్చిచూస్తే 600 అనేది పెద్దమొత్తమే. ఇట్లా ఈపారితోషిక మొత్తాన్ని ప్రోత్సాహకరంగా పెంచిన కవికోకిల కుమారులు శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డి శ్లాఘనీయులు.

ఇక యీ పిడు బహుమానగ్రహీతల్లో యువకుడైన డాక్టరు మహీధర నళినీమోహనరావుగారు గట్టివాడుగనే కనపడుతున్నారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఫిజిక్సులో ఎం. ఎస్‌సి. డిగ్రీపొందిన తర్వాత, మాస్కో స్టేట్ యూనివర్శిటీ నుంచి పిహెచ్. డి. పట్టాకూడా పొందగలిగారు. ప్రస్తుతం ఢిల్లీ నేషనల్ ఫిజికల్ లాబొరేటరీసులో — Physics of the Ionosphere, Radio Astronomy శాఖల్లో పరిశోధన చేస్తున్నారు. కేవలం డిగ్రీలు సంపాదించడమే గాకుండా తెలుగులో ఆసక్తికరంగా అనేక వైజ్ఞానిక శాస్త్రవిషయాలపై పుంఖానుపుంఖాలుగా రచనలు చేసినవారు, చేస్తున్నవారు. దాదాపు 10 గ్రంథాలుదాకా ప్రచురణపొందాయి, ప్రచారంలో కొచ్చాయి, తెలుగులో శాస్త్రవిషయాలను ప్రచారంలోకితెచ్చాయి.

ఇక శ్రీవాత్సవగారు అగమెరిగిన బ్రాహ్మలు. సాహిత్య విమర్శకులుగా పేరెన్నికగన్నవారు. సాహిత్య విమర్శ ప్రక్రియల్లో అధునాతనమైన కొత్త పుంతలు తొక్కినవారు. ప్రత్యేకించి తెలుగులో శాస్త్రరచనలు కూడా చేసినవారు. వీరు వ్రాసిన 'సెల్లివిజ్ఞాన కథ' కేంద్ర ప్రభుత్వబహుమతికూడా పొందింది. అట్లనే బాలలను, వయోజనులను దృష్టిలో వుంచుకుని వాతావరణ సూచనలపై వ్రాసిన 'వానరాకడ' అనే పుస్తకమూ, 'రంగు రంగుపూలు' అనే పుస్తకమూకూడా కేంద్రప్రభుత్వ బహుమతులను అందుకున్నాయి. ఇట్లా ఇద్దరూ కవికోకిల వైజ్ఞానిక బహుమతికి అర్హులైనవారేనని చెప్పాలి.

ఇక కవికోకిలజయంతిసభకు సంబంధించిన వివరాలు— సభాధ్యక్షులు శ్రీ. కె. వి. రమణారెడ్డిగారు కవికోకిల జీవితంపైనా, సాహిత్యంపైనా అనర్ఘమైన పరిశోధనాగ్రంథం వ్రాసినవారు. కవికోకిల సాహిత్యాదులపై ప్రసంగించడానికి శ్రీ దాశరథిగారు మద్రాసునుండివచ్చారు.

రమణారెడ్డిగారు అధ్యక్షులుగా కవికోకిల జయంతిగూర్చి, పురస్కారసభలను గూర్చి చక్కగా పరిచయం చేశారు. ఒకప్పుడు బల్లికాస్త్రము, పుట్టుమచ్చల శాస్త్రాలే శాస్త్రాలుగా ప్రచారమైన యీ దేశంలో మొట్టమొదట యీ మూఢవిశ్వాసాల పట్టును వదల్చి నవయుగభావచేతనకు అక్షరరూప మిచ్చి ప్రోదిచేసిన వీరేశలింగం, గురజాడ వగైరాల కోవలో తెలుగు దేశంలో విజ్ఞాన శాస్త్రానుకూలవాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో కవికోకిల థర్డ్‌ఫారం గ్రాడ్యుయేట్ అయివుండీ మనిషి తెల్సుకో తగినంతగా మొత్తం తెల్సుకోవాలని ఆరాటపడ్డాడం పేర్కొన్నాడు. ఈమధ్యన పాశ్చాత్యభావ ప్రపంచంలో శ్రీ సి. పి. స్నో లేవనెత్తిన 'టూ కల్చర్స్' ఓవాదాన్ని ఖండిస్తూ శాస్త్రవిజ్ఞానం, సారస్వతప్రజ్ఞ —ఈ రెంటి సమన్వయసాధన, సమ్యగవగాహన కవికోకిలలో స్పష్టంగా దృశ్యమాన మవుతుందన్నారు.

అనంతరం దాశరథిగారు తన ప్రసంగంలో చాలా చాలా విషయాలను స్పృశిస్తూపోయారు. కవికోకిల మనోహరమైన వసంతగానంచేసిన ఆరామంవంటి యీ నెల్లూరుకు మళ్ళీ పుష్కరం తర్వాత (పుష్కరం క్రింద కవిత్రయజయంతుల ప్పుడు వచ్చి తిక్కనపై ప్రసంగించారు) రావడం తన మహద్భాగ్యమన్నారు.

కవిత్వంపైనన్న నజ్రూల్ ఇస్లాం, రవీంద్రుడు వగైరాకవులపైన కాసేపు తన పువ్యాఖ్యానరథాన్ని మళ్ళించాడు. రామిరెడ్డిగారు పార్శీ అనువాదాలుచేసివున్నాడు గనుక, తనూ పార్శీభాషను అధ్యయనం చేసినవాడు గనుక పార్శీ కవులనుగూర్చి కూడా కొంత స్పృశించారు.

ఉమర్ ఖయ్యాంను అనువదించడం కంటేకూడా సాదీకవితను అనువదించడం కష్టతరమైనా; రామిరెడ్డిగారు 'గులాబితోట', 'పండ్లతోట' పేర్లతో సాదీగారి కవితను ఎంతో సమర్థవంతంగా అనువదించాడని పేర్కొన్నారు. సాదీ కవిత సహజంగా క్లిష్టంగావుంటుంది, గనుక రామిరెడ్డిగారు యీ అనువాదానికి ఎక్కువ శ్రమపడికూడా వుంటారన్నారు. ఈ రెండు గ్రంథాలకు వ్యాఖ్యలువ్రాయించి చిన్నచిన్న పుస్తకాలుగా పరిష్కరించి ముద్రిస్తే మరింత ప్రచారంలోకి రాగలవేమోనన్నారు.

కవికోకిల కవిత్వంలోని కొన్ని వ్యాకరణ దోషాలు, దుష్టసమాసాలపైకూడా (ఉదా: ధర్మాకాంతులు — అనే పదం) కాసేపు తగిలీ తగలనట్లు మాట్లాడారు. అనంతరం తెలంగాణా ఆంధ్రోద్యమ్యంలో జరిగిన విశేషాలనుగూర్చికూడా మాట్లాడారు. మొత్తంమీద దాశరథిగారుచేసిన కవికోకిల సాహిత్యపరిశీలన స్వల్పమే అయినా, వారి పువ్యాఖ్యానంలో బొత్తిగా ఏకాగ్రత లోపించినట్లు చినా, అనర్గళమైన వాగ్ధురి ఆయనసొత్తుగాబట్టి సదస్యులకు ఎక్కడా 'బోర్' అన్పించలేదు.

ఇక ఆనాటి కవికోకిలజయంతిసభకల్లా 'హైలైట్' డాక్టర్ మహీధర నళినీమోహనరావుగారి ప్రసంగమే. నిజానికి అతిముఖ్యమైన అంశంకూడా అదేగదా.

నళినీమోహనరావుగారు తన ప్రసంగంలో-క్లిష్టమైన శాస్త్రవిషయాలనుకూడా తెలుగుభాషలో సరళంగా బోధించే అవకాశం బోలెడంతవుందని ఋజువుచేశారు. 'రాకెట్లు — అంతరిక్షయానం' అనేదానికి సంబంధించిన దాదాపు సర్వవిషయాలను కాలేజీ క్లాసులో పాఠం చెప్పినట్లుగా అమిత విశదంగా తెలుగులో అర్థమయ్యేటట్లు బోధించారు. మధ్య మధ్య చరిత్ర, వాంఙ్మయవిషయాలు, చాటుపద్యాలు, ప్రబంధపద్యాలు పుటంకిస్తూ 'వుభయభాషాప్రవీణుడు' గా రంజిల్లారు.

తుంబా రాకెట్ ప్రయోగక్షేత్రంలో మనవాళ్ళు జరుపుతున్న ప్రయోగాలతో ప్రారంభించి చంద్రలోకయాత్రా విశేషాలదాకా విపులంగా చెప్పారు.

సుమారు 60-70 కిలోమీటర్ల ఎత్తున ఆకాశంలో ఏమి జరుగుతున్నదో, వాతావరణంలో ఏయేమార్పులు జరుగుతున్నవో రాకెట్లు ప్రయోగించి తెల్సుకోవడమే తుంబాలో మనవారుచేస్తున్నది అన్నారు. ఇందుకు రాకెట్లే ఎందుకు ప్రయోగించాలి? బెలూన్లు ఎందుకు ప్రయోగించి తెల్సుకోకూడదు? విమానాల్ని ఎందుకు పంపకూడదు? బెలూన్లు 15-16 మైళ్ళ దాటి పైకిపోలేవన్నారు. పైకిపోయేకొద్దీ గాలిలోవుండే హైడ్రోజన్ వగైరా వాయువులు చాలావరకు తగ్గిపోతాయి గనుక; అట్లనే విమానాలు సుమారు 10-15 మైళ్ళుదాటి పైకి వెళ్ళలేవు, ఆపైన గాలి అనేది వుండదుగనుక.

మరి రాకెట్లు పంపడమంటే ఎట్లా? తారాజువ్వకు నిప్పంటించి వదిలితే పైకి ఎగిరి ఆకాశంలో టపాసాఎట్లాపేల్తుందో రాకెట్లుకూడా అంతే అన్నారు. తారాజువ్వలో సురాకారం, గంధకం వగైరా ఇంధనపు పేలుడు పదార్థాలు కూరినట్లే, రాకెట్లలోకూడా కూరి పంపుతారన్నారు.

అయితే ఘనపదార్థమైన ఇంధనపు మందులు కూరినవీ; ద్రవపదార్థమైన ఇంధనపుమందులు కూరినవీ— యిట్లా రాకెట్లు రెండురకాలన్నారు. ద్రవపదార్థమైన ఇంధనాలు పెట్టిపంపినందువల్ల ప్రయోజనం? రాకెట్ గమనాన్ని, వేగాన్ని సరిచేసుకుంటూ మార్చుకుంటూ వెళ్లవచ్చు— మోటారు, ఎలక్ట్రానిక్ పరికరాలను అమర్చినందువల్ల అన్నారు.

రాకెట్ లోపల రెండు అరలుగా అమర్చి; వొక అరలో ప్రాణవాయువు -180 డిగ్రీలకుచల్లబర్చివుంచబడుతుందనీ; ఇంకొకఅరలో ద్రవపదార్థ ఇంధనాలు, అంటే హైడ్రోజన్ పెరాక్సయిడ్, ఆల్కహాల్, ఫ్లోరిన్, నైట్రోక్లోరిక్‌ఆసిడ్ వగైరా ఎన్నో రసాయనిక ద్రవ్యాల మిశ్రమంతో తయారవుతుందన్నారు ఆ ఇంధనం. తర్వాత యీ రెండు అరలనూ వైర్లద్వారా మోటారు, ఎలక్ట్రానిక్ పరికరాలద్వారా క్రింద నిగ్రహించడంతో రాకెట్ మార్గాన్ని, వేగాన్ని సరిచేసుకొనేదానికి వీలవుతుందని చెప్పారు. రాకెట్లు సాధారణంగా 18 వేల మైళ్ళ వేగంతో తిరుగుతుంటాయన్నారు. రాకెట్ వొకసారి ఒక కక్ష్యదాకావెళ్లి భూమిచుట్టూ తిరగడం ప్రారంభించిన తర్వాత యిక ఇంధనం అవసరముండదనీ, అప్పుడప్పుడే అది తిరుగుతుంటుందని అన్నారు.

ఇక భూమిపైననేరే కొంత ఎత్తుదాకా వాతావరణం అనేది వున్నది. ఇతర గ్రహాలపైకూడా అట్లనే వున్నదా? చంద్రుడిమీద వాతావరణం లేనట్లేనని యిప్పటివరకు శాస్త్రజ్ఞులు నిరూపించగలిగారు అన్నారు. జీవ ఐతకడానికి సమశీతోష్ణస్థితి (-100 డిగ్రీలనుండి + 100 డిగ్రీలదాకా), ప్రాణవాయువూ, నీరు ప్రత్యేకించి అవసరమన్నారు. బుధగ్రహం మీదమాత్రం చెట్లు వగైరా జీవులు బ్రతికేందుకు అవకాశాలున్నట్లు శాస్త్రజ్ఞులు తెల్సుగలిగారనీ— ఇంకా సమగ్రపరిశోధనలవల్లకాని పూర్తి వశ్యాలు వెల్లడికావన్నారు.

ఈ విధంగా వారి ప్రసంగంసాగింది. మధ్యమధ్య ప్రశ్నలు, వాటికి సమాధానాలు; సందేహాలు, వాటినివృత్తి—యిట్లా వుండింది కాసేపు సభ. వారి ప్రసంగం నుండీ, వారితో జరిపిన సంభాషణల నుండీ కొన్ని పేర్కొనతగిన విషయాలు వున్నాయి. వాటి గూర్చివచ్చే మరువారం.



ఇటీవల వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో జరిగిన స్వామి రామతీర్థ జయంతిలో ప్రసంగిస్తున్న శ్రీ బులుసు వెంకటేశ్వర్లు, అధ్యక్షత వహించిన శ్రీ మోచర్ల రామకృష్ణయ్య.

స్వామి రామతీర్థ జయంతి

నెల్లూరు సభలో శ్రీ బులుసు వెంకటేశ్వర్లు ప్రసంగం

ప్రోగ్రెసివ్ యూనియన్ తరఫున జయంతులు, సభలు దండిగానే జరుగుతున్నాయి. నెల్లూరు జన్‌కమ్‌టాక్సు ఆఫీసరు శ్రీ బి. బి. సుబ్బారావుగారి తండ్రి, బహుగ్రంథకర్త, పండితుడు, సాహిత్యంలో కేంద్రప్రభుత్వ బహుమతిగ్రహీత అయిన శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారు యిటీవల నెల్లూరువచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని వర్ధమానసమాజంవారు 'శ్రీ స్వామిరామతీర్థ జయంతి' రూపంలో వొక సద్గోష్ఠిని యేర్పాటుచేశారు.

లాహోర్ విశ్వవిద్యాలయంలో లెక్కల ప్రొఫెసరుగా వుండి, స్వామి వివేకానంద బోధతో సన్యాసాన్ని స్వీకరించి, గొప్ప తపస్సంపన్నులై, జపాన్-అమెరికా దేశాల్లో భారతీయుల ఆధ్యాత్మిక సంపద్విశేషాన్ని వంచిపెట్టిన యోగిపుంగవులు స్వామి రామతీర్థ జీవిత విశేషాలనుగూర్చి, వారి అమూల్య బోధనలను గూర్చి శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారు మంచి భావమయ ప్రసంగం చేశారు.

అధ్యక్షత వహించిన మోచర్ల రామకృష్ణయ్యగారు మాట్లాడుతూ— బులుసు వెంకటేశ్వర్లుగారు వ్రాసిన ఆత్మ చరిత్ర— 'సర్వదుఃఖ నివారణోపాయములు'— అనే గ్రంథం తనకు అత్యంత అభిమానమైనదని పేర్కొన్నారు. ఆ తర్వాత శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు వెంకటేశ్వర్లుగారిని గౌరవపురస్సరంగా నూతన వస్త్రాలతో సన్మానించారు. —మా. వి.